

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

శనివారం 04 జూలై 2026 | పేజీలు : 04


# అనంతలో దొంగ నోట్ల తయారీ ముఠా

- శారద నగర్‌లో విజయవాడ పోలీసుల మెరుపు దాడులు
- రెడ్ హ్యాండెడ్ గా ఇద్దరు కేటుగాళ్ళు అరెస్ట్
- నకిలీ కరెన్సీ, ముద్రణ యంత్రాలు, ల్యాబ్ టాప్ స్వాధీనం




పట్టుబడిన నిందితులు రాజు, సురేష్ , శారదా నగర్ లోని నకిలీ నోట్లను ప్రింటింగ్ చేసే ఇల్లు

**అనంతపురం క్రైమ్ జూలై 03 ప్రభాతవార్త**
డబ్బును సంపాదించడం కన్నా ప్రింట్ చేసుకొని వాటిని అమాయకులను మోసం చేసి వారికి అంటగట్టి కోటేశ్వరులు కావడం ఈజీ అనుకున్నారు... కానీ చట్టానికి అడ్డంగా దొరికిపోయారు.. ఆంధ్రప్రదేశ్ లో నకిలీ నోట్ల ముఠాలు రాష్ట్ర సరిహద్దులు దాటి నెట్వర్క్ వాసులకు కుదిపేసింది. పోలీసులు రంగ ప్రవేశంతో నకిలీ నోట్ల ముద్రణ కాస్తా బట్టబయలు అయింది.... ముఠా సభ్యులు పోలీసుల చేతికి చిక్కి చివరకు కటకటాల పాలయ్యారు. ఈ ఉదంతానికి సంబంధించి పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి.. అనంతపురం నగర నడిబొడ్డున కొన్నేళ్లుగా గుట్టుచప్పుడు కాకుండా దొంగ నోట్లను ముద్రిస్తున్న ఇద్దరు ప్రధాన నిందితులను రెడ్ హ్యాండెడ్ గా అదుపులోకి తీసుకోవడం జిల్లా వ్యాప్తంగా తీవ్ర కలకలం సృష్టించింది. పేద, సామాన్య ప్రజలను ముంచేలా భారీ ఎత్తున కరెన్సీని ముద్రించి మార్కెట్లోకి వదిలేందుకు ప్రయత్నించిన ఈ ముఠా గుట్టును సైబర్, ఇంటెలిజెన్స్




పోలీసులు సీజ్ చేసిన ముద్రణ సామాగ్రి , ఘటనా స్థలిలో ఉన్న విజయవాడ పోలీసులు

అనంతపురం జిల్లాకు కూడా విస్తరిస్తున్న ఉదంతం ఒకటి అనంతపురం జిల్లాలో వెలుగుజూసింది... ఈ వ్యవహారం జిల్లా సాగుతున్న దొంగ నోట్ల తయారీ కేంద్రాన్ని విజయవాడ పోలీసులు అత్యంత వ్యూహాత్మకంగా దాడి చేసి బట్టబయలు చేశారు. ఈ ఆపరేషన్లో సమాచారంతో పోలీసులు రట్టు చేశారు. నగరంలోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న శారదా నగర్‌లోని మిగతా 4 లో...

# పని రోజులు పెరిగాయి.. కూలీ పెరిగింది

## - వీబీజీరామ్‌జీ పథకం ప్రారంభం సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత



కూలీ పని చేస్తూ విబిజి రామ్‌జీ పథకం కార్యక్రమాన్నిప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత



పూలతో విబిజి రామ్‌జీ పథకం పేరును రాసిన దృశ్యం

**రాప్తాడు, జులై 3 ప్రభాతవార్త**
వీబీజీరామ్‌జీ పథకం వలన కూలీలకు పనిరోజులు పెరిగాయని అలాగే వారికిచ్చే కూలీ కూడా పెరిగిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఉపాధి హామీ పథకంలో మార్పులు తెస్తూ కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. పథకం ప్రారంభం సందర్భంగా కనగానపల్లి మండలం దాదులూరు పంచాయతీ కుర్లపల్లి గ్రామంలో కూలీలతో సమావేశమయ్యారు. ఇటీవల కూలీలు చెక్ డ్యాం నిర్మాణం చేపట్టగా..అక్కడ వీబీజీ రామ్‌జీపేరును పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఎమ్మెల్యే సునీత కూలీలతో కలిసి కాసేపు పనులు చేశారు. అనంతరం వారితో మాట్లాడుతూ.. ఎవరెవరు ఎన్ని రోజులు పని చేశారు.. ఎంత వేతనం వచ్చిందన్న అంశాల గురించి తెలుసుకున్నారు. ఆ తర్వాత రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయంలో పథకం ప్రారంభాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. తిరుపతిలో కేంద్ర మంత్రివర్యులు చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగాలను వీక్షించిన అనంతరం కూలీలు మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓతో పాటు అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ..ఉపాధి హామీ పథకాన్ని కూలీలకు మరింత చేరువచేసేందుకు కేంద్ర ప్రభుత్వం కొన్ని మార్పులు చేస్తూ వీబీ జీ రామ్ జీ పథకాన్ని తీసుకొచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా ఇవాల్టి నుంచి ఈ పథకం అమల్లోకి వచ్చిందన్నారు. గతంలో వంద రోజులు మాత్రమే ఉన్న పని దినాలను ఇప్పుడు 125 రోజులకు పెంచారన్నారు. మన రాష్ట్రంలో గతంలో 307 రూపాయలు కూలీ ఉండగా.. దానికి అదనంగా 5రూపాయలు పెంచి 312 రూపాయలు చేశారన్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు ఇవ్వగా 10 శాతం రాష్ట్ర వాటా ఉండేది అన్నారు. అయితే ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు ఇస్తుందని రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం భరించాల్సి ఉంటుందన్నారు. 30 శాతం అదనంగా రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడినప్పటికీ ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. కూలీలంతా దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు. కనీసం నాలుగు గంటల పాటు పనిచేసి పూర్తిస్థాయి కూలీ తీసుకోవాలన్నారు. గతంలో లాగా కూలీల విషయంలో రాజకీయాలు ఉండవన్నారు పనిచేసిన ప్రతి ఒక్కరికి డబ్బు జమవుతుందన్నారు. ఈ విషయంలో అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉండాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు.

# ఉద్యోగులు సమయపాలన పాటించాల్సిందే

## - వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండాల్సిందే - ప్రతి వార్డెన్ మెనూ ఖచ్చితంగా అమలు చేయాలి

## - సోషల్ వెల్ఫేర్ డీడీ గా రాజేశ్వరమ్మ బాధ్యతలు స్వీకరణ

వార్త ప్రభావం

**అనంతపురం న్యూటౌన్, జూలై 3 ప్రభాతవార్త**
అనంతపురం జిల్లా సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ గా రాజేశ్వరమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గత ఏడాదికి పై గా రెగ్యులర్ డీడీ లేకపోవడంతో కొన్ని నెలలు బీసీ వెల్ఫేర్ డీడీ కి ఇన్ ఛార్జ్ డీడీ గా బాధ్యతలు అప్పగించారు. ఆ డీడీ తనకు వద్దని చెప్పడంతో ఇటీవల గిరిజన సంక్షేమ శాఖ జిల్లా అధికారి శ్రీనివాసరావు కు ఇన్ ఛార్జ్ డీడీ గా బాధ్యతలు అప్పగించారు. పల్నాడు జిల్లా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారిగా పనిచేస్తున్న రాజేశ్వరమ్మకు డీడీగా పదోన్నతి కల్పిస్తూ అనంతపురం జిల్లాకు బదిలీ చేస్తూ తాజాగా ప్రభుత్వం జీవో విడుదల చేసింది. నూతన డీడీ గురువారం రాత్రి అనంతపురం చేరుకున్నారు. శుక్రవారం ఉదయం ఇన్‌ఛార్జ్‌డీడీ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఆ తర్వాత జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆ తర్వాత నూతన డీడీ ను ఇన్ ఛార్జ్ డీడీతో పాటు అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్లు రామ్మోహన్, శ్రీనివాసులు, రాము నాయక్, జగన్నాథ్, కార్యాలయం ఉద్యోగులు, పలువురు వార్డెన్లు పుష్పగుచ్ఛం లు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**గ్రేడ్2 వార్డెన్ నుండి డీడీ గా :** నూతనంగా డీడీగా బాధ్యతలు స్వీకరించిన రాజేశ్వరమ్మ 1986లో గ్రేడ్2గా ఉద్యోగంలో చేరి గిద్దలూరు, కంభం లో పని చేశానని, 2005 ఆగస్టు 5న గ్రేడ్1వార్డెన్‌గా పదోన్నతిపొందానాన్ని, ఆ తర్వాత 2017 నవంబర్ 19న అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ గా పదోన్నతి పొందానని, ఆ తర్వాత 2025 మే23న డిస్ట్రిక్ట్‌సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్‌గా పదోన్నతి పొందానని, ఆ తర్వాత 2026 జూన్ 25న డీడీగా పదోన్నతి పొంది జూలై 2న బాధ్యతలు స్వీకరించాలని నూతన డీడీ వార్తకు తెలిపారు.

**సమస్యలపై స్పందించిన డీడీ :** నూతనంగా డీడీగా రాజేశ్వరమ్మ జిల్లాకు వస్తున్న సందర్భంగా జిల్లాలో నెలకొన్న సమస్యలపై కొత్త డీడీకి సమస్యలు స్వాగతం..! అనే శీర్షికతో శుక్రవారం వార్త దినపత్రికలో కథనం ప్రచురితం అయింది. ఈ కథనానికి నూతన డీడీ స్పందించారు. జిల్లా కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగులు ప్రతిరోజు సమయపాలన పాటించాలని, ఉద్యోగుల్లో ఎలాంటి మనస్పర్థలు, ఈర్ష ద్వేషాలు లేకుండా కలిసిమెలిసి పనిచేయాలని ఉద్యోగులకు సూచించారు. అదేవిధంగా వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండాలని, మెనూ ఖచ్చితంగా అమలు చేయాలని, రాబోయే పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత శాతం పెంచేలా పర్యవేక్షణ పెంచాలని, అందులో భాగంగానే శనివారం వార్డెన్లతో సమావేశం ఏర్పాటు చేశామని, తాను అందరికీ అందుబాటులో ఉంటానని, ఉద్యోగులు, వార్డెన్లు సమయపాలన పాటించాలని, విధులు పట్ల నిర్లక్ష్యం చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటామని డీడీ వార్తకు తెలిపారు.



నూతన డీడీకి పుష్పగుచ్ఛ అందజేస్తున్న ఇన్ ఛార్జ్ డీడీ శ్రీనివాసులు, ఏఎస్ డబ్ల్యూ ఓ లు రామ్మోహన్, రామునాయక్

**నూతన డీడీ వస్తున్న ఆలస్యంగా విధులకు :** నూతన డీడీ శుక్రవారం ఉదయం బాధ్యతల స్వీకరించడానికి జిల్లా కార్యాలయానికి వస్తున్నారని మూడు రోజుల క్రితమే అందరూ ఉద్యోగులకు తెలుసు. కానీ నూతన డీడీ ఉదయం 9 గంటలకు కార్యాలయానికి వచ్చారు. 10:20 గంటలకు బాధ్యతలు స్వీకరించారు. ఆ సమయానికి జిల్లా కార్యాలయంలో పలువురు ఉద్యోగుల కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. అందులో పర్యవేక్షకులు రజియాబేగం, శంకర్, సీనియర్ అసిస్టెంట్ అరుణ , డిప్యూటేషన్ మీద పనిచేస్తున్న వార్డెన్ వాణి శైలజ కుర్చీలు ఖాళీగా ఉన్నాయి. కొంతసేపటి తర్వాత రజియాబేగం, వాణి శైలజ వచ్చారు. ఆ తర్వాత మరికొంత ఆలస్యంగా అరుణ వచ్చారు. సాయంత్రం అయినా మరొక పర్యవేక్షకులు రాలేదు. నూతన డీడీ వస్తున్నారని తెలిసినా, అదే రోజు ఉద్యోగుల సమయపాల పాటించడం లేదని వార్త దినపత్రికలో కథనం వచ్చిన పలువురు ఉద్యోగులు ఆలస్యంగా విధులకు రావడం గమనార్హం.






ఉదయం 10:30 గంటలకు ఖాళీగా ఉన్న ఉద్యోగుల కుర్చీలు

# పల్లె పోరు పై .. ఆశావాహులు

## - పంచాయతీల ఓటర్ల జాబితా సిద్ధం - ఎన్నికలకు ఆశావహుల ఎదురు చూపు

## - సమాచార సేకరణలో అధికారులు ఎన్నికలకు సిద్ధమని సంకేతాలు ఇస్తున్న ప్రభుత్వం




**రొళ్ల జులై 3 (ప్రభాత వార్త):**
గ్రామ పంచాయతీల పదవీ కాలం ఏప్రిల్ లో ముగిసింది.తదుపరి ఎన్నికలు నిర్వహించి మళ్లీ సర్పంచులను ఎన్నుకోవాల్సి ఉండగా ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది.దీంతో గ్రామ పరిపాలన అస్తవ్యస్తంగా మారింది.దీనికితోడు ఎన్నికలు నిర్వహించాలన్న హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించి ఎన్నికలకు సిద్ధమైనట్టు సంకేతాలు వెలువడుతున్నాయి.ఈ నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా అసెంబ్లీ ఓటర్ల జాబితాను నమూనాగా తీసుకుని గ్రామాల్లో ఓటర్ల జాబితాను సిద్ధం చేసుకోవాలని ఆదేశించింది.దీంతో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల లో పంచాయతీ సిబ్బంది ఓటర్ల జాబితాలను ముమ్మరంగా సిద్ధం చేస్తున్నారు. మరోవైపు ఆయా మండలాలలో అభ్యర్థుల ఆశావాహులు కూడా ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.ప్రస్తుతం ప్రత్యేక అధికారుల పాలన సాగుతోంది.ఎంపిటిసి,జడ్ పిటిసి స్థానాలకు కూడా సెప్టెంబరు 25తో గడువు ముగియనుంది.ఈ నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు కూటమి ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అధికారులు ఈ ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు.ఇందులో భాగంగా ఈ సారి ఎంపిటిసి స్థానాలను పంచాయతీలతో మ్యాపింగ్ చేస్తున్నారు.పంచాయతీలోని వార్డుల వివరాలు, ఆ వార్డుల్లోని ఓటర్లతో కూడిన సమాచారాన్ని ఎపి సేవా పోర్టల్లో నిక్షిప్తం చేస్తున్నారు.పాలనపై ప్రజల అసంతృప్తి..! డిసెంబర్ లో ఎన్నికలలు?ఏప్రిల్ 3 నుంచి అన్ని గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారుల పాలన మొదలైంది.త్రీవ పనిభారంతో ఉన్న అధికారులు తమకు అదనంగా అప్పగించిన పంచాయతీల పాలనపై దృష్టి సారించలేని పరిస్థితి. ప్రత్యేకాధికారుల పాలన సక్రమంగా లేక గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే తిష్ట వేస్తున్నాయి.ముఖ్యంగా తాగునీరు, పారిశుద్ధ్య సమస్యలు పల్లె ప్రజలను వేధిస్తున్నాయి.మౌలిక వసతుల కల్పన కలగా మారింది.తాగునీరు,పారిశుద్ధం,వీధి దీపాల నిర్వహణపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.జడ్పి పాలకవర్గం గడువు సెప్టెంబర్లో ముగియనుంది.దీంతో జెడ్పీతో కలిపి పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తారా అనే చర్చలు మొదలయ్యాయి. సెప్టెంబర్లో ఎన్నికలు నిర్వహిస్తామని మంత్రులు ప్రకటిస్తున్నారు.అన్ని సవ్యంగా జరిగితే డిసెంబర్లోపు ఎన్నికలు నిర్వహించేలా ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం. రిజర్వేషన్ల ఖరారు ఎప్పుడు? గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డులు, సర్పంచుల రిజర్వేషన్లు ఖరారు కావాల్సి ఉంది.గత రిజర్వేషన్ల ఆధారంగా ఈసారి తమకే చాన్స్ వస్తుందని కొందరు భావిస్తున్నారు.మరోవైపు ఆశావహులు.. ముఖ్యంగా అధికార కూటమికి చెందిన వారు రిజర్వేషన్లను తమకు మిగతా 4 లో...

# యువనేత నారా లోకేష్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు ప్రకాష్‌రెడ్డి

## - నీకు ధైర్యముంటే మాతో ఎదురుగా కూర్చోని చర్చించవచ్చు - నీ వెనుక ఎవరున్నా భయపడేదిలేదు

## - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ధ్వజం - గన్‌మెన్ల కోసమే ప్రకాష్‌రెడ్డి డ్రామా అని ఆరోపించిన పరిటాల శ్రీరామ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి ఎమ్మెల్యేలు

**అనంతపురం, జూలై 3 ప్రభాతవార్త బ్యూరో**
మా యువనాయకుడు మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదని నీకు ధైర్యముంటే మాతో ఎదురుగా కూర్చోని చర్చించవచ్చని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రత్యేకంగా రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదురి ప్రకాష్‌రెడ్డికి సవాల్ విసిరారు. నీ వెనుక ఎవరున్నా ఏ మాత్రం భయపడేదిలేదని చెబుతూ మా యువనాయకుడు నారా లోకేష్‌కు, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మకు, నాకు హత్యారాజకీయాలు తెలియవని అనవసరంగా ఆరోపణ చేస్తే నమ్మే వారు ఎవరూ లేరని ఎమ్మెల్యే అమిలిలేని సురేంద్రబాబు వెల్లడించారు. తనను చంపడానికి మంత్రి నారా లోకేష్ ప్రోద్బలంతో ఎమ్మెల్యేలు పరిటాల సునీత, అమిలినేని సురేంద్రబాబు హత్యారాజకీయాలు చేస్తున్నారని రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి చేసిన ఆరోపణల నేపథ్యంలో శుక్రవారం అనంతపురం నగరంలోని ఎస్ఆర్ గ్రాండ్‌లో విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్రబాబు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, ధర్మవరం నియోజవర్గం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్‌లు పాల్గొని వైసిపి నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిపై ఆరోపణలు సంధించారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ ఎస్ఆర్ ఇన్‌ఫ్రా కన్‌స్ట్రక్షన్స్ సంస్థను మా పెద్దలు స్థాపించింది కాదని 1983లో మేమే కష్టపడి సంస్థను స్థాపించామని వివిధ నిర్మాణ పనులు వేగంగా చేయడం వల్ల బోనస్‌లు కూడా తీసుకున్నామన్నారు. అనేక హైవేలతో పాటు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసి మా సంస్థ గుర్తింపు తెచ్చుకుందన్నారు. అందులో భాగంగా మా క్రషర్ నుండి బయటకు వస్తున్న వాహనం రోడ్డుపై వేగంగా వచ్చిన వాహనాలను చూసి పది మీటర్ల దూరంలో తన కారును ఆపినట్లు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డే స్వయంగా చెప్పాడని ఆయన గుర్తు చేశారు. మళ్లీ ఏదో చేసేందుకు ప్రయత్నించారంటూ ప్రగల్బాలు పలుకుతున్నాడని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో చక్రపాణి అనే వ్యక్తిని చంపడానికి వాహనాల్లో వెళ్లింది నీవు కాదా అంటూ ప్రకాష్‌రెడ్డిని ప్రశ్నించారు. నేను సౌమ్యుడిని అని 1991లో మా దుకాణాలపై దాడులు చేసినా కూడా మేము ఎదుర్కొనగలిగామని ఆనాడే భయపడలేదన్నారు. కళ్యాణదుర్గం రోడ్డు వేస్తుంటే నీ బావమరుదులు అడ్డుకున్నారని అప్పటి ఎస్‌పి మీ బావమరుదుల మీద కేసు పెడితే కాళ్ల బేరానికి వచ్చింది నీవు కాదా అంటూ ఆయన విమర్శించారు. ధర్మవరం నియోజకవర్గం టిడిపి ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి కేవలం గన్‌మెన్ల కోసమే ఈ ఎత్తుగడని చెబుతూ గన్‌మెన్లు కావాలంటే జిల్లా ఎస్‌పి, జిల్లా కలెక్టర్, డిఐజిలను కలిసి విన్నవించుకోవచ్చని కానీ ఇలాంటి చౌకబారు ప్రయత్నాలు చేయడం సరికాదన్నారు. గతంలో హంద్రీనీవా కాలువ కాంట్రాక్టర్లు, సబ్ కాంట్రాక్టర్లను బెదిరించి ఇబ్బందులు పెట్టడం, ఘర్షణలు జరగడంతో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే గన్‌మెన్లను తొలగించిందని ఆయన గుర్తు చేశారు. ఒక ఆగివున్న లారీని వెనుక నుండి స్కార్పియో వాహనం తగిలించుకుని తిరిగి నాపై కుట్ర జరుగుతోందంటూ గన్‌మెన్లు కావాలని గతంలో మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అడిగారని శ్రీరామ్ వెల్లడించారు. ఆ సంఘటనపై పోలీసులు ఎంక్వైరీ చేస్తే అది కట్టు కథ అని తేల్చి గన్‌మెన్లు ఇవ్వలేదని అందుకే ఇప్పుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కొత్త నాటకానికి తెర లేపాడని ఆయన ఆరోపించారు. హంద్రీనీవా మిగతా 3 లో...

# పాల శీతలీకరణ కేంద్రానికి... పూర్వ వైభవం ఎప్పుడు?

## - పది సంవత్సరాల నుంచి మూతపడిన పాల శీతలీకరణ కేంద్రం

## - కంబదూరు పాల శీతలీకరణ కేంద్రాన్ని పునఃప్రారంభించాలని పాడి పశు రైతులు డిమాండ్

## - ఉపాధి కోల్పోయిన మహిళలు.. నష్టాల్లో పశు పోషకులు



కంబదూరులో మూతపడిన పాల శీతలీకరణ కేంద్రం

**కంబదూరు, జూలై 3, ప్రభాతవార్త**
ఒకప్పుడు కంబదూరు మండలంలోని పాడి రైతులకు అండగా నిలిచి, డ్వాక్రా మహిళలకు ఉపాధి కల్పించిన పాల శీతలీకరణ కేంద్రం నేడు శిథిలావస్థకు చేరింది. చాల సంవత్సరాల నుంచి కంబదూరు మండల కేంద్రంలో ఉన్న పాల శీతలీకరణ కేంద్రం మూతపడడంతో పాడి రైతులు , మహిళలు ఉపాధిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పాడి పరిశ్రమ అభివృద్ధి, రైతులకు గిట్టుబాటు ధర, మహిళలకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో గతంలో ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. మండలంలోని వివిధ గ్రామాల నుంచి సేకరించిన పాలను ఇక్కడ శీతలీకరించి డెయిరీలకు పంపించేవారు. దీంతో రైతులకు మంచి ధర, ప్రజలకు నాణ్యమైన పాలు అందేవి.అయితే పశుసంవర్ధక , పాడి పరిశ్రమ శాఖ అధికారుల నిర్లక్ష్యం, నిర్వహణ లోపంతో కేంద్రం మూతపడింది.ప్రస్తుతం భవనం శిథిలావస్థకు చేరుకోగా, శీతలీకరణ యంత్రాలు, పాల నిల్వ ట్యాంకులు తుప్పుపట్టి పాడైపోతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలో 1600 మంది పాడి రైతులు పెద్ద ఎత్తున పాల ఉత్పత్తి చేపడుతున్నప్పటికీ పాల శీతలీకరణ కేంద్రం లేక రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు పాలను విక్రయించాల్సి వస్తోంది. మరోవైపు అదే పాలను వినియోగదారులకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో ఈ కేంద్ర నిర్వహణను డ్వాక్రా మహిళా సంఘాలకు అప్పగించడంతో అనేక మందికి ఉపాధి లభించింది. కేంద్రం మూతపడటంతో ఆ ఉపాధి కూడా కోల్పోయారు.కూటమి ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి కంబదూరులోని పాల శీతలీకరణ కేంద్రాన్ని ఆధునిక సౌకర్యాలతో పునఃప్రారంభించాలని పశుపోషకులు, మహిళలు, గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**పాల శీతలీకరణ కేంద్రం పనిచేస్తున్నప్పుడు మాకు పాలకు గిట్టుబాటు ధర వచ్చేది : పాడి రైతు వెంకటేష్ , కంబదూరు**



మా మండలంలో పాల శీతలీకరణ కేంద్రం పనిచేస్తున్నప్పుడు మాకు పాలకు గిట్టుబాటు ధర వచ్చేది. ఇప్పుడు కేంద్రం మూతపడడంతో ప్రైవేట్ వ్యాపారులకే తక్కువ ధరకు పాలు అమ్మాల్సి వస్తోంది. పశువుల మేత, మందులు, నిర్వహణ ఖర్చులు రోజురోజుకూ పెరుగుతున్నా పాలకు సరైన ధర దక్కడం లేదు. ప్రభుత్వం వెంటనే పాల శీతలీకరణ కేంద్రాన్ని పునఃప్రారంభిస్తే రైతులకు న్యాయం జరుగుతుంది. మహిళలకు కూడా మళ్లీ ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

## రైలు ఢీకొని ఎలుగుబంటి మృతి

డి.హిరేహాళ్ జూన్ 3 ప్రభాతవార్త



రైలు ప్రమాదంలో మృతి చెందిన ఎలుగుబంటి

రైలు ఢీ కొన్న ఘటనలో వన్యప్రాణి ఎలుగుబంటి మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నట్లు కళ్యాదుర్గం అటవీశాఖ రేంజ్ అధికారి రామచంద్రుడు తెలిపారు. శుక్రవారం వేకువ జామున డి.హిరేహాళ్ మండల పరిధిలోని బాధనహాల్ గ్రామ సమీపంలో చిన్నహాగరి రైల్వే ట్రాక్ వద్ద రైలు ఢీకొని ఎలుగుబంటి మృత్యువాత పడినట్లు సమాచారం అందడంతో డిఆర్ఓ దామోదర్ రెడ్డి, సిబ్బంది తో కలిసి ఘటనా స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన చెప్పారు. సుమారు నాలుగేళ్ల వయస్సు గల మొగ ఎలుగుబంటి బాదనహాల్-చిన్నగరి రైల్వే బ్రిడ్జి సమీపంలో ట్రాక్ దాటే సమయంలో ప్రమాదవశాత్తు రైలు ఢీకొని ఈ ఘటన చోటు చేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఎలుగుబంటి మరణించిన విషయం తెలుసుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించి అనంతరం పోస్టుమార్టం నిమిత్తం ఎలుగుబంటి మృతదేహాన్ని కుంట మారమ్మ దేవాలయం వద్దనున్న ధర్మపురి నర్సరీ సమీపానికి తరలించామన్నారు. ఎలుగుబంటి మరణించిన విషయం పశు వైద్యాధికారి డాక్టర్ సూర్యనారాయణరెడ్డి కి సమాచారం అందించి పోస్టుమార్టం నిర్వహించి దహనం చేసినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో తమ సిబ్బంది బీట్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం, విశ్వనాథ్, శంకర్, నాగేంద్ర పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వైద్యధికారి ఆధ్వర్యంలో ముందస్తు చర్యలు

బ్రహ్మసముద్రం జులై 3 ప్రభాతవార్త



బ్లీచింగ్ పౌడర్ వేస్తున్న దృశ్యం

వర్షాకాలం కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల ముందుచర్యలలో భాగంగా మండలంలోని గొంచిరెడ్డిపల్లి గ్రామం నందు వైద్యాధికారి డాక్టర్ రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో బ్లీచింగ్ పౌడర్ మరియు అబెట్ ద్రావణం చల్లించడం జరిగింది. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ రాబోయే వర్షాకాలంలో టైఫాయిడ్ డెంగ్యూ మలేరియా అతిసార వంటి అంటూ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందువల్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఇంటి పరిసరాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. సాయంత్రం పూట వేపాకు పొగ చేసుకోవాలని ప్రతి శుక్రవారం ఫ్రైడే పాటించాలని, ఏ పూటకాపూట వేడిగా భోజనం చేయాలని భోజనానికి ముందు తప్పనిసరిగా చేతులు శుభ్రపరచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోవైద్యధికారి డాక్టర్ రాజేష్ కుమార్.ఆశా కార్యకర్త ఆదిలక్ష్మి, గ్రీన్అంబాసిడర్ నాగరాజు పాల్గొన్నారు.

## పాము కాటుకు మహిళ మృతి

రాయదుర్గం జులై3 ప్రభాతవార్త



మృతి చెందిన చిట్టెమ్మ (ఫైల్ ఫోటో)

పాము కాటుకు గురై మహిళ మృతి చెందింది.ఈ సంఘటన రాయదుర్గం మండలం మల్లాపురం గ్రామంలో జరిగింది వివరాలు ఇలా గ్రామానికి చెందిన బోయ చిట్టమ్మ అనే మహిళ గత జూన్ 26 శుక్రవారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా పాముకాటు వేసింది దీంతో వెంటనే కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను రాయదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యుల సూచన మేరకు బళ్లారి విమ్స్ ఆసుపత్రికి తరలించారు. వారం రోజుల పాటు అక్కడ చికిత్స పొందుతూ చిట్టెమ్మ శనివారం రాత్రిమృతి చెందారు. నిరుపేద కూలి కుటుంబానికి చెందిన ఆమె మరణంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని ఆదుకుని తగిన ఆర్థిక సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. మృతురాల భర్త శ్రీనివాసులు వీరికి ముగ్గురు ఆడపిల్ల లు సంతానం ఇద్దరికీ వివాహమైంది రెండో అమ్మాయి గర్భవతి కాన్పు కోసం పుట్టింటికి వచ్చింది అట్లు తెలిపారు ఈమెకు మహిళా సంఘాల తరఫున బీమా సౌకర్యం ఉంటే వర్తించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇద్దరు నిరుపేద కుటుంబాలకు రెండు నెలల రేషన్ పంపిణీ

అనంతపురం కల్చరల్, జూలై 03 ప్రభాతవార్త



నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దృశ్యం

సమాజ సేవే పరమోద్దేశంగా ముందుకు సాగుతున్న గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేడు ఇద్దరు అత్యంత నిరుపేద కుటుంబాలకు రెండు నెలలకు సరిపడా నిత్యావసర రేషన్ సామగ్రిని పంపిణీ చేశారు.సహాయం పొందిన కుటుంబాల్లో ఒక కుటుంబ పెద్ద ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా, మరో కుటుంబ పెద్ద గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు. కుటుంబ పరిస్థితులు అత్యంత దయనీయంగా ఉండటంతో, వారి కష్టాలను గుర్తించిన గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ మానవతా దృక్పథంతో వారికి రెండు నెలలకు సరిపడా రేషన్ అందించి అండగా నిలిచింది.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ ఖాజీ జాహిద్ హుస్సేన్ , అనంతపురం 40వ డివిజన్ ఇన్‌చార్జి ఇనాయతుల్లా , అలీ హోండా, పఠాన్ జీలాన్, షమీర్ ముఖ్య అతిథులుగా పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. ట్రస్ట్ సభ్యులు కూడా కార్యక్రమంలో పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ అధ్యక్షులు హాజీ జీలాన్ బాషా మాట్లాడుతూ, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన ప్రతి దాతకు, అతిథులకు, ట్రస్ట్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూత అందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు.అదేవిధంగా, ఇలాంటి సేవా కార్యక్రమాలకు ఆర్థికంగా లేదా ఇతర రూపంలో సహాయం చేయాలనుకునే దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు గరీబ్ కా దర్ద్ ట్రస్ట్ అధ్యక్షులు హాజీ జీలాన్ బాషాను సంప్రదించాలని ట్రస్ట్ విజ్ఞప్తి చేసింది."మన చిన్న సహాయం ఒక నిరుపేద కుటుంబానికి పెద్ద ఆశగా మారుతుందని, మానవత్వమే మన గొప్ప సంపదన్నారు.

## కణేకల్ మేజర్ పంచాయతీ ఈవోగా ఏ. మంజుల బాధ్యతల స్వీకారం

కణేకల్, జూలై 03 ప్రభాతవార్త



ఈఓ గా బాధ్యతలు చేపట్టిన మంజుల

కణేకల్ మేజర్ గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (పంచాయతీ కార్యదర్శి)గా ఏ. మంజుల బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమెకు పంచాయతీ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఘనంగా స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం ఏ. మంజుల మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు పారదర్శకంగా అందించేందుకు కృషి చేస్తానని చెప్పారు.ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేలా పంచాయతీ సిబ్బందితో సమన్వయంగా పనిచేస్తూ, కణేకల్ మేజర్ పంచాయతీ అభివృద్ధికి కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ పై అపోహాలు వద్దు మున్సిపల్ కమిషనర్

హిందూపురం జులై 3 ప్రభాతవార్త



వివరాలు వెల్లడిస్తున్న కమిషనర్

కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ లో ప్రస్తుతం జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అపోహాలు పెట్టుకోవద్దని మున్సిపల్ కమిషనర్, ఎన్నికల రిటర్నింగ్ సహాయ అధికారి మల్లికార్జున సూచించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని తన చాంబర్లో ఎస్ ఐ ఆర్ పై అవగాహన కల్పించేలా వివరాలు వెల్లడించారు. మున్సిపాలిటీ పరిధిలో 1,31,434 ఓట్లు ఉన్నాయని చెప్పారు. 118 బిఎల్వోలు ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్వహిస్తున్నారని ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారం వారు అందిస్తారనిచెప్పారు. ఓటర్లు అందరూ తప్పనిసరిగా ఎస్ఐఆర్ లో భాగస్వాములై ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని వివరాలను నమోదు చేసి తిరిగి బిఎల్ఓ లకు ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు. ఓటరుగా కొనసాగింపుకు ఎస్ఐఆర్ ప్రక్రియ కీలకం అన్నారు. మరణించిన వారి ఓట్లను, డబుల్ ఓట్లను, ఒకచోట నుంచి ఇంకో చోటికి వెళ్లిపోయిన వారి ఓట్లను మాత్రమే తొలగించడం జరుగుతుందని చెప్పారు. 2002 సంవత్సరంలో ఎస్ఐఆర్ ప్రక్రియ జరిగినందున దాని ఆధారంగా ఆనాటి ఓటరు జాబితా వివరాలను తప్పనిసరిగా ఫారంలో పొందుపరచాల్సి ఉంటుందని చెప్పారు. దీంతోపాటు వారి తల్లితండ్రుల్లో ఎవరో ఒకరి వివరాలను కూడా చూపించాలని అన్నారు. 2002 లో మీ వివరాలు లేదా మీ తల్లిదండ్రుల వివరాలు ఇవ్వకపోయినా మీ ఓటు తీసివేయడం జరగదు. జులై 14 వివరాల నమోదు ప్రక్రియ ముగిసిన తర్వాత ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తొలగించిన వారికి నోటీస్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ఎన్నికల కమిషన్ సూచించిన 11 ధ్రువీకరణ పత్రాల్లో ఏదేని ఒకటి సమర్పిస్తే చాలు అని వారిని ఓటరుగా కొనసాగించడం జరుగుతుందన్నారు. 1987 ముందు జన్మిస్తే ఎక్కడ పుట్టారు.. డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ ఇవ్వాలని, 19872004 మధ్యలో ఉన్నట్లయితే అప్పుడు ఓటర్ తో పాటు వాళ్ళ తల్లి లేదా తండ్రి పుట్టిన స్థలము, పుట్టిన తేదీనే నిర్ధారించే ఒక 11 రకాల పత్రాలు ఎలక్షన్ కమిషన్ చెప్పిన వాటిలో ఏదో ఒకటి ఇవ్వాలని, 2004 తర్వాత పుట్టిన వారు ఓటర్ తో పాటు ఓటర్ తల్లి మరియు తండ్రి వాళ్ల పుట్టినటువంటి స్థలము వాళ్ళు పుట్టిన తేదీని ధ్రువీకరించేటువంటి 12 రకాల పత్రాల్లో ఏదో ఇవ్వాలి అన్నారు. ఈ విధంగా మీరు ఓటు కొనసాగించవచ్చు ఎవరు కూడా ఇబ్బంది కానీ సందేహం పడాల్సినటువంటి అవసరం లేదు అని కమిషనర్ వివరించారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన జిల్లా అదనపు వైద్యాధికారి




ఆసుపత్రిని తనిఖీ చేస్తున్న జిల్లా అదనపు వైద్యాధికారి జయలక్ష్మి

కంబదూరు, జూలై 3 , ప్రభాత వార్త

కంబదూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయలక్ష్మి శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని వివిధ రికార్డులను పరిశీలించిన ఆమె గత ఏడాది నుంచి నమోదైన కుష్టు, క్షయ, హెచ్ఐవీ,ఎయిడ్స్ చికిత్సలకు సంబంధించిన వివరాలతో పాటు గర్భిణుల హై రిస్క్ కేసుల నమోదును సమీక్షించారు.అనంతరం మండల వైద్యాధికారి డాక్టర్ ఆసియాతో మాట్లాడిన ఆమె, పీహెచ్‌సీ పరిధిలోనే అవసరమైన అన్ని రక్త పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా హెచ్ఐవీ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. గర్భిణుల నమోదు అనంతరం వారి పూర్తి వివరాలను ఎంసీపీ కార్డులో నమోదు చేయడంతో పాటు, అభా ఐడీ ఆధారంగానే నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు.ప్రతి గర్భిణికి ప్రభుత్వ ఆసుపత్రిలోనే సురక్షిత ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని గర్భిణులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. వారిని అవసరమైనప్పుడు ఆసుపత్రికి తీసుకువచ్చి సురక్షిత ప్రసవం జరిగేలా చూడాల్సిన బాధ్యత ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలపై ఉందన్నారు.గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య అవసరాలను తీర్చడంలో వైద్య సిబ్బంది కీలక పాత్ర పోషించాలని, పీహెచ్‌సీకి వచ్చే గర్భిణులకు స్టాఫ్ నర్సులు తగిన సూచనలు అందించి సురక్షిత ప్రసవానికి అవసరమైన సేవలు అందించాలని సూచించారు.ఈ తనిఖీలో జిల్లా పారామెడికల్ అధికారి నాగన్న, పీహెచ్ఎన్ కమలమ్మ, ఎంపీహెచ్ఈఓ కృష్ణమోహన్, ఎంపీహెచ్ఎస్ ఎఫ్ లీలావతి, ఫార్మసిస్ట్ పరశురామ్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రుతి, స్టాఫ్ నర్స్ విమల పాల్గొన్నారు.

## భార్య హత్య కేసులో నిందితుడు అరెస్ట్

- మంగంపల్లి బస్ స్టాండ్ వద్ద పట్టుకున్న పోలీసులు - రిమాండ్‌కు తరలింపు



నిందితున్ని అరెస్ట్ చేసిన పోలీసులు

శెట్టూరు, జులై 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని మంగంపల్లి గ్రామంలో గత నెల జూన్ 28న జరిగిన భార్య హత్య కేసులో నిందితుడైన భర్తను పోలీసులు అరెస్ట్ చేశారు. గ్రామానికి చెందిన కురుబ తిప్పేస్వామి (తండ్రి: కురుబ వయ్యాలప్ప) తన భార్య కురుబ మమతను హత్య చేసి పరారైన విషయం తెలిసిందే. ఈ కేసును సీరియస్‌గా తీసుకున్న పోలీసులు నిందితుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో 03072026 తేదీన కళ్యాణదుర్గం రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నీలకంటేశ్వర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం శెట్టూరు మండలం మంగంపల్లి బస్ స్టాండ్ సమీపంలో నిందితుడిని అదుపులోకి తీసుకుంది. అరెస్ట్ అనంతరం నిందితుడిని విచారించి, కోర్టు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన స్థానికంగా సంచలనం రేపిన విషయం తెలిసిందే.

## ప్రైవేటు, కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో ఫీజుల దోపిడిను అరికట్టండి

-గిరిజన ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త



గిరిజన ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్

ప్రైవేటు, కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో విచ్చలవిడిగా కొనసాగుతున్న ఫీజుల దోపిడిను అరికట్టాలని ఇందుకోసం ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని గిరిజన ఐక్య సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మూడ్ కేశవనాయక్ కోరారు. శుక్రవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఇవ్వాలన్న ఉద్దేశంతో సామాన్య మధ్యతరగతి కుటుంబాలు సైతం తమ పిల్లలకు ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో చేర్చి యాజమాన్యాలు చెప్పే వివిధ రకాల ఫీజులు, స్టేషనరీ వస్తువులకు వేలాది రూపాయలు ధారపోస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోయి తీవ్ర మానసిక ఒత్తిడులకు గురై అనారోగ్యాల పాలవుతున్నారన్నారు. అడ్డూ అదుపు లేకుండా కొనసాగుతున్న పబ్లిసిటీ కారణంగానే పేద, మధ్యతరగతి కుటుంబాలు తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలను ఎంచుకొంటున్నారని వాపోయారు. ప్రైవేటు, కార్పొరేట్ వైద్యశాలల్లో అయితే జలుబు చేసిందని వెళితే అవసరంలేని రకరకాల టెస్టులు చేయించి ఫీజుల రూపంలో ప్రజలను పీక్కు తింటున్నారన్నారు. ప్రభుత్వాసుపత్రుల్లో పని చేస్తున్న అనేక మంది వైద్యులు ప్రైవేటు క్లీనిక్‌లు, ఆసుపత్రులు ఏర్పాటు చేసుకొని నిబంధనలను తుంగలో తొక్కుతున్నారన్నారు. అనేక మంది అర్హత లేకున్నా ఆర్ఎంపీలుగా అవతారమెత్తి ప్రథమ చికిత్సకు బదులు అన్ని రకాల చికిత్సలుచేస్తున్నా అధికారయంత్రాంగం పట్టనట్లువ్యవహరిస్తోందని వాపోయారు. డబ్బు,పరపతి కల్గిన బడావ్యక్తులు విద్య, వైద్యాన్ని సేవ మాదిరిగా కాకుండా వ్యాపారంగా మార్చుకొని పేద, సామాన్య, మధ్య తరగతి ప్రజలను పీక్కుతింటున్నాయని వాపోయారు. ఇప్పటికైనా విద్య, వైద్యాన్ని ఆదాయ వనరుగా మార్చేసిన ప్రైవేటు, కార్పొరేట్ విద్య, వైద్య సంస్థలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మూడ్ కేశవనాయక్ కోరారు.

## లేపాక్షిలో పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

-విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషి చేయాలి



మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలిస్తున్న అధికారులు

లేపాక్షి, జూలై 3 ప్రభాతవార్త

లేపాక్షి మండల కేంద్రంలోని పాఠశాలలు, అంగన్‌వాడి కేంద్రాన్ని అధికారులు శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఎన్ఎస్ఆర్ఓ జిల్లా పరిషత్



అంగన్‌వాడి కేంద్రంలో రికార్డులను తనిఖీ చేస్తున్న అధికారులు

ఉన్నత పాఠశాల, జెడ్‌పిహెచ్ఎస్ ఉర్దూ ఉన్నత పాఠశాల, ఎంపిపిఎస్ ఉర్దూ బాలుర ప్రాథమిక పాఠశాల, ఎంపిపిఎస్ ఉర్దూ బాలికల పాఠశాల, ఎంపిపిఎస్ మెయిన్ పాఠశాలలను ప్రత్యేక అధికారి దేవానంద్‌కుమార్, ఎంపిడిఓ వాసుదేవరెడ్డి, ఎంఈఓ నాగరాజులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు పట్టికలను తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల పనితీరుపై పరిశీలించారు. మధ్యాహ్న భోజన అమలుతీరును విద్యార్థులతో అడిగి తెలుసుకున్నారు. అనంతరం మినీ అంగన్‌వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు పంపిణీ చేస్తున్న పౌష్టికాహారానికి సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంత పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలను ఉపాధ్యాయులకు వివరించారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బిజెపి మండల కమిటీలు ఏర్పాటు

-స్థానిక సంస్థల గెలుపే లక్ష్యం

-బిజెపి మండల అధ్యక్షులు నరసింహామూర్తి



కమిటీలను ఏర్పాటు చేసుకున్న బిజెపి నాయకులు

లేపాక్షి, జూలై 3 ప్రభాతవార్త

మండల కేంద్రమైన లేపాక్షిలోని ఆర్‌జెహెచ్ ఫంక్షన్ హాల్‌లో బిజెపి మండల కమిటీ నియామకాలను శుక్రవారం బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా మండల అధ్యక్షురాలుగా ఉష, మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా గంగాధర్‌యాదవులను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. అనంతరం మండల బిజెపి అధ్యక్షులు నరసింహమూర్తి, సీనియర్ నేత ఆదిమూర్తి మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి బిజెపి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. సర్పంచు, ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించేందుకు నేటి నుండి ఇంటింటా ప్రచారం నిర్వహించాలన్నారు. గ్రామస్థాయిలో మహిళలను, వెనుకబడిన వర్గాల వారిని బిజెపిలో చేర్పించేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలన్నారు. త్వరలోనే ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ మోర్చాలతో పాటు వివిధ కమిటీలను ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారిని పార్టీ నాయకత్వం గుర్తిస్తుందన్నారు, స్థానిక సంస్థల్లో బిజెపి జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి రాజు, జిల్లా నాయకులు హరీష్‌గుప్తా, యువ మోర్చా మండల అధ్యక్షులు ఈశ్వర్‌ప్రసాద్, మహిళా నాయకురాలు మాలతి, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతిఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి సాయం

-86 మందికి రూ.36.34 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి పయ్యావుల కేశవ్



లబ్ధిదారుకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త

అర్హులైన, ఆపదలో ఉన్న పేదలందరికీ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ప్రభుత్వం సహాయం అందిస్తుందని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. ఉరవకొండ మండల పరిధిలోని తన స్వగ్రామమైన పెద్ద కౌకుంట్లలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాలకు



సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో మంత్రి పయ్యావుల కేశవ్

చెందిన 86 మంది లబ్ధిదారులకు 36,34,710 రూపాయలు సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ పేద ప్రజలకు ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదురైన వారికి సీఎంఆర్ఎఫ్ నుంచి అందిస్తున్న సాయం జీవితాలను, కుటుంబాలను నిలబెడుతోందన్నారు. కాగా వజ్రకరూరు మండలానికి చెందిన 19 మంది, ఉరవకొండ పట్టణానికి చెందిన ఏడుగురు, రూరల్ మండలానికి చెందిన 23 మంది, బెలుగుప్ప మండలానికి చెందిన 11 మంది, కూడేరు మండలానికి చెందిన 10 మంది, విడపనకల్లు మండలానికి చెందిన 16 మంది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ సాయం చెక్కులను అందుకున్నారు. మంత్రి పయ్యావుల కేశవ్‌కు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల తెలుగుదేశం, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలన అధికారి సయ్యద్ షమీర్

-శుభాకాంక్షలు తెలియజేసిన పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త



బాధ్యతలు చేపట్టిన మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలన అధికారి సయ్యద్ షమీర్

ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ నూతన పరిపాలన అధికారిగా సయ్యద్ షమీర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గుత్తి మండలం కొత్తకోట పంచాయతీకు గ్రేడ్-2 పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ కరడికొండ పంచాయతీ పరిపాలన అధికారిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయనకు గ్రేడ్-1 అధికారిగా పదోన్నతి కల్పిస్తూ ఉరవకొండ మేజర్ గ్రామ పంచాయతీ పరిపాలన అధికారిగా నియమించిన విషయం తెలిసిందే. శుక్రవారం ఆయన మేజర్ పంచాయతీ కార్యాలయం చేరుకొని పంచాయతీ పూర్తి అదనపు పరిపాలన అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహమ్మద్ రఫీ నుంచి బాధ్యతలు చేపట్టగా పంచాయతీ ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంచాయతీ నూతన పరిపాలన అధికారి సయ్యద్ షమీర్ విలేఖరులతో మాట్లాడుతూ అందరి సహకారంతో పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ ప్రభుత్వ కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం ఆయన ఎంపీడీవో బి.వి.రవిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు.

## భర్త మూడు రోజులుగా కనిపించలేదని భార్య పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

కల్వర్టు బ్రిడ్జి నీటిలో శవమై తేలిన హరిజన కేశన్న



నీటిలో శవమై తేలిన హరిజన కేశన్న



హరిజన కేశన్న (ఫైల్‌ఫోటో)

బెలుగుప్ప జూలై 03 ప్రభాతవార్త

మండల పరిధిలోని యలగల వంక గ్రామానికి చెందిన హరిజన నాగభూషణ ఆలియాస్ బు సప్ప కుమారుడు హరిజనకేసన్న వయసు 40 సంవత్సరాలు ఊరి బయట శివార్లలో కల్వర్టు బ్రిడ్జి కింద నీటిలో శవమయి తేలిన సంఘటన శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. భార్య మోనిక బంధువులు తెలిపిన వివరాల మేరకు పీర్ల పండుగ సందర్భంగా అతిగా మద్యం సేవించి కనిపించకుండా పోయాడు భార్య మోనిక బంధువులతో కలిసి వెతికినా కూడా కనిపించలేదన్నారు. పశువులు కాపర్లు గ్రామస్తులు అటుగా వెళుతున్న కల్వర్టు బ్రిడ్జి కింద శవమై తేలడంతో బంధువులకు సమాచారం అందించారు. ఉటావుటిన బంధువులు అక్కడికి చేరుకొని మృతి చెందిన హరిజన కేసును చూసి భార్యభంధువులు కన్నీరు మున్నూరుగా విలువించారు. ఏఎస్సై రామదాసు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతునికి భార్య మోనిక ఇద్దరు కుమారులు మనోహర్ మధు ఉన్నారని తెలిపారు.

## సచివాలయం తనిఖీ నిర్వహించిన ఎంపీడిఓ

బ్రహ్మసముద్రం జులై 3 ప్రభాతవార్త



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

బ్రహ్మ సముద్రం మండల కేంద్రంలోని సచివాల్నయ ను స్థానిక ఎంపి డి ఓ ఏకంబారేశ్వ రయ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు బి ఇందులోభాగ గంగా ఓటర్ డిజిటలైజేన్ష్ ను బి యల్ ఓ లు సక్రమంగా నిర్వహిస్తు న్నారా లేదా అని సమీక్షించారు. అనంతరం వారికి సూచిస్తు త్వరిత గతిన ఓటర్ ఎన్యుమారెష్పన్ ప్రక్రియ నిరహించాలని ఆదేశించారు.

## ఆకులేడు గ్రామంలో దళిత కుటుంబాలపై దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలి, రక్షణ కల్పించాలి - కెవి.పి.ఎస్

అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో

కేవీపీఎస్సీ జిల్లా కార్యాలయంలో కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప ఆకులేడులో దళితులపై దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి, దళితులకు రక్షణ కల్పించాలని కోరుతూ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అనంతపురం జిల్లా, సింగనమల మండలం, ఆకులేడు గ్రామంలో దళిత (ఎస్సీ) కుటుంబాలపై మొహారం పండుగ సందర్భంగా డప్పులు కొట్టే దళితులపై దాడి చేసి, కులం పేరుతో దూషించడమే కాకుండా జిల్లా ఎస్పీకి జరిగిన ఘటనపై ఫిర్యాదు చేసి తిరిగి వస్తున్న దళితులపై అనంతపురం హౌసింగ్ కార్యాలయం ఎదురుగా మరోసారి దాడి చెయ్యడం, గ్రామంలో దళిత కాలనీకి వెళ్లి మహిళలను పిల్లలను బెదిరించడం వీధి రౌడీలు లాగా దౌర్జన్యం చేయడాన్ని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. రాజీకి రాకపోతే సాంఘిక బహిష్కరణ కూడా చేస్తామని బెదిరించడం చూస్తే దళితులకు రక్షణ అవసరము ఎంతైనా ఉన్నది. శుక్రవారం ఎస్సీ కాలనీలోకి ప్రవేశించి, వీధి వీధి తిరుగుతూ మహిళలను భయభ్రాంతులకు గురిచేశారన్నారు. "రాజీ పడాలి లేకపోతే మీ 200 ఎస్సీ కుటుంబాలను గ్రామం నుంచి వెలివేస్తాం. మీ మగవాళ్లు ఎక్కడున్నారు..? గ్రామం వదిలి వెళ్లిపోవాలి" అంటూ బహిరంగంగా బెదిరింపులకు పాల్పడ్డారన్నారు. దీంతో గ్రామంలోని మహిళలు, చిన్నారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారని తెలిపారు. బాధిత కుటుంబాలకు భద్రత కల్పించడం రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

**బాధిత 200 ఎస్సీ కుటుంబాలకు నిరంతర పోలీస్ రక్షణ కల్పించాలి :** గ్రామ బహిష్కరణ బెదిరింపులకు పాల్పడిన దాడులకు పాల్పడిన వడ్డే నాగభూషణ్, వడ్డే దద్దశీన, వడ్డే సుబ్రహ్మణ్యం, మాజీ సర్పంచ్ వడ్డే రామాంజనేయులు, వడ్డెర మహేష్ పై ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం, ఇతర సంబంధిత చట్టాల కింద కఠిన చర్యలు తీసుకోవాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కమిటీ కోరుతున్నారు.

## ఉపకరణాల పంపిణీ



ఉపకరణాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కేంద్రంలోని న్యూ టౌన్ భవిత కేంద్రం ప్రాంగణంలో శుక్రవారం ఏడు నియోజకవర్గాల పరిధిలోని భవిత కేంద్రాల్లో విద్య నభ్యసిస్తున్న దివ్యాంగ విద్యార్థులకు ఉపకరణాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ, రాష్ట్ర వికలాంగుల సంక్షేమ చైర్మన్ గుడిపాటి నారాయణస్వామి, మాంసపు కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ప్రకాష్ నాయుడు, అసిస్టెంట్ కలెక్టర్ సూయాష్ కుమార్, సమగ్ర శిక్ష ఆంధ్రప్రదేశ్ ఏపీసీ టీ.శైలజ, దివ్యాంగుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ అర్చన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 478 మంది దివ్యాంగ విద్యార్థులకు అవసరమైనతదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. అలాగే సమగ్ర శిక్షలో పనిచేస్తున్న 62 మందికు గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సహిత విద్య కోఆర్డినేటర్ ఫణి రాజ్, సమగ్ర శిక్ష జిల్లా కార్యాలయ సెక్టోరియల్ అధికారులు, సిబ్బంది, ప్రత్యేక ఉపాధ్యాయులు, భవిత కేంద్రాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కక్షలు కార్పణ్యాల జోలికి వెళ్లకండి



గ్రామస్తులతో మాట్లాడుతున్న శింగనమల ఎస్ఐ ప్రసాద్

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని సి.బండమీతపల్లి గ్రామాన్ని శుక్రవారం శింగనమల ఎస్ఐ కె.ప్రసాద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామస్తులందరూ కలిసి కట్టుగా ఉండాలని, ఏవైనా సమస్యలు ఏర్పడితే వివాదాల జ్యోలికి వెళ్లకుండా తన దృష్టికి తీసుకురావాలన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా గౌరవించాలన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## యువతి ఆత్మహత్య

శింగనమల, జులై 3 ప్రభాతవార్త



: శ్రీమణి (ఫైల్‌ఫోటో)

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామానికి చెందిన రంగనాయకమ్మ, రామచంద్ర కుమార్తె శ్రీమణి కర్నూలులోని అశోక కాలేజీలో బిటెక్ రెండో సంవత్సరం చదువుతోంది. గత కొద్ది రోజులుగా తీవ్ర కడుపునొప్పితో బాధపడుతున్న శ్రీమణి గురువారం కళాశాల నుంచి స్వగ్రామం వెస్ట్ నర్సాపురంకు వచ్చినట్లు శింగనమల పోలీసులు తెలిపారు. ఇంటికొచ్చిన తర్వాత కడుపునొప్పి తీవ్రతరం కావడంతో ఇంటిలో ఉన్న పురుగుల మందు తాగి ఆత్మహత్య పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శాస్త్రీయ ఆలోచన జెవివితోనే సాధ్యం - నగర అధ్యక్షులు కె.ప్రసాద్ రెడ్డి



సభ్యత్వ నమోదును స్వీకరిస్తున్న దృశ్యం

అనంతపురం, జూలై 3 ప్రభాత వార్త బ్యూరో

ప్రజలలో శాస్త్రీయ ఆలోచనలను పెంపొందించడం జన విజ్ఞాన వేదికతోనే సాధ్యమవుతుందని నగర అధ్యక్షులు కె.ప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం నగర కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ ఉపాధ్యాయులతో నిర్వహించిన సభ్యత్వ క్యాంపెయిన్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 40 సంవత్సరాలుగా సమాజంలో నెలకొన్న ఆశాస్త్రీయ భావాలను, మూఢాచారాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు కృషి చేస్తుందని అన్నారు. విద్యాసంస్థలలో విద్యార్థులకు సైన్స్ పట్ల మక్కువ పెంచే అనేక కార్యక్రమాలను నిర్వహిస్తు ందని అన్నారు. విద్యార్థులు చెప్పింది వినడంతోనే సరి పెట్టుకోవడం అవస రం లేదని ప్రశ్నించడం అలవర్చుకోవాలనే విషయాన్ని జెవివి తెలియ జేస్తుందని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులతో చెకుముకి సంబరా లు నిర్వహిస్తుందని అన్నారు. కావున నిరంతరం సమాజం లోని ప్రజల అభ్యున్నతకు కృషి చేసే జెవివిలో రూ.20 రసుముతో సభ్యులుగా చేరాలని ఆయన ఈ సందర్భంగా ఉపా ధ్యాయులను కోరారు. అనం తరం ప్రధానోపా ధ్యా యురాలు వై.రేణుకకు సభ్యత్వ రసీదును అందజేశారు. కార్యక్రమంలో నగర కోశాధికారి రామిరెడ్డి, సీనియర్ నాయకులు ప్రజు సురేష్, వై.రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## త్వరలో తల్లికి వందనం నగదు విడుదల

అనంతపురం న్యూటౌన్, జూలై 3 ప్రభాతవార్త

తల్లికి వందనము పథకం 2026-27 సంవత్సరానికి సంబంధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము జూలై నెలలో నిధులు విడుదల చేయబోతోంది అనంతపురం జిల్లాలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న అర్హత కలిగిన ఎస్సీ విద్యార్థులు తప్పనిసరిగా విద్యార్థి పేరు మీద నూతన అకౌంట్ లేదా పోస్టల్ బ్యాంకు ఖాతా అకౌంట్ తెరవాల్సి ఉంటుందని జిల్లా షెడ్యూల్డ్‌కులాల సంక్షేమం అండ్ సాధికార అధికారి రాజేశ్వరమ్మ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ ఖాతాను ఎన్పీసీఐ లింక్ చేయించుకోవడం ద్వారా మాత్రమే తల్లికి వందనము పథకం ప్రయోజనాలు అందవచ్చు. అందువల్ల ఈ నెల 10 వ తేదీ లోపు ఖాతా తెరిచి లింక్ పూర్తి చేయాలి. కళాశాల యాజమాన్యాలు, స్వర్ణ గ్రామం మరియు స్వర్ణ వార్డు సచివాలయం సిబ్బంది, విద్యార్థులకు తప్పనిసరిగా విద్యార్థి పేరు మీద నూతన అకౌంట్ లేదా పోస్టల్ బ్యాంకు ఖాతా అకౌంట్ తెరవాలి అవసరమైన మార్గనిర్దేశనలు జారీ చేయాలి. ఈ సమాచారం సంబంధిత విద్యాశాఖ అధికారులు, విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు గమనించాలని వారు కోరారు.

## నాయినవారిపల్లిలో గ్రామ సభ



: నిరసన వ్యక్తం చేస్తున్న ఎబివిపి నాయకులు

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాయినవారిపల్లి గ్రామంలో కూటమి ప్రభుత్వం తరుపున ప్రధానమంత్రి ఆవాజ్ యోజన పథకం కింద పక్కా గృహాల నిర్మాణానికి లబ్దిదారుల ఎంపికకు గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపిడిఓ భాస్కర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నాయనవారిపల్లి పంచాయితీకి 18 గృహాలు మంజూరు అయ్యాయని, అందులో 15 గృహాలు ఎటువంటి అభ్యంతరం లేదని, 3 గృహాల నిర్మాణానికి అభ్యంతరం వచ్చినందున వాటిని కూడా పరిష్కరించి వెంటనే వాటిని మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినారాయణ, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారాయణ, నాయనవారి పల్లి పంచాయితీ ప్రత్యేక అధికారి ఏఓ అన్వేష్‌కుమార్, హౌసింగ్ ఏఈ శశికళ, వర్క్ ఇన్స్‌పెక్టర్ రమేష్, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాస్త్రీయ సమాజం నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

### - మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్





సభ్యత్వ రషీదును అందజేస్తున్న దృశ్యం

రాప్తాడు, జులై 3 ప్రభాతవార్త

శాస్త్రీయ దృక్పథం కలిగిన సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా కీలకమని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ ఎం.గేయానంద్ అన్నారు. జన విజ్ఞాన వేదిక రాప్తాడు మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని మాంటిస్సోరి ఎలైట్ స్కూల్ నందు జరిగిన జెవివి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో విద్యార్థుల ఆలోచన తీరుకు అనుగుణంగా బోధించడంతోపాటు, శాస్త్రీయ ఆలోచనల పట్ల ఆసక్తి కలిగే విధంగా వారిని తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని అన్నారు. 1991 తర్వాత కాలంలో విద్యా రంగంలో అనేక మార్పులు వచ్చాయని ప్రస్తుతం వాటి వేగం మరింత పెరిగిందని తెలియజేశారు. కేవలం 20 రూపాయల రుసుముతో ప్రతి ఒక్కరు జన విజ్ఞాన వేదికలో సభ్యత్వం తీసుకొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులను కోరా రు. అనంతరం స్కూల్ కరస్పా ండెంట్ కృష్ణ సమీంకు, ప్రిన్సి పాల్ ప్రతాప్ రెడ్డికి సభ్యత్వ రసీదును అందజేశారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ సాకే భాస్కర్ జిల్లా నాయకులు శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాల విద్యను కార్పొరేట్ కబంధహస్తాల నుంచి విముక్తి కల్పించాలి

### - ప్రభుత్వ పాఠశాలలను పటిష్టం చేయాలి

అనంతపురం న్యూటౌన్, జూలై 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎబివిపి ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అందులో భాగంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రవేట్ కార్పోరేట్ పాఠశాల చేస్తున్న విద్యా వ్యాపారాన్ని అరికట్టాలని, నిబంధనలు విరుద్ధంగా అక్షరాల పేరుతో పుస్తకాలు యూనిఫామ్ విక్రయం చేస్తూ లక్షల రూపాయలు దోచుకుంటున్నారని కనీసం ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక వస్తి సదుపాయాలు లేవని రాష్ట్ర ప్రభుత్వంకు కార్పొరేట్ బదులపై ఉన్నటువంటి మక్కువ ప్రభుత్వ బదులపై లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అగ్గిపెట్టె లాంటి భవనాలలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు నడుపుతూ విద్యార్థుల జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయని తెలిపారు. విద్యను రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేట్ కబంధహస్తాల్లో నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాల అడ్మిషన్ పెంచాలని కార్యక్రమాన్ని చేస్తున్నారని ముందుగా మంత్రులు, ప్రజాప్రతినిధులు విద్యాశాఖ అధికారుల యొక్క పిల్లల్ని ప్రభుత్వ బదులలో చేర్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత బస్సు సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించుకుంటే ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్లు శివరాజ్,గిరి, జిల్లా సంఘటన మంత్రి అంకిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాజేష్ నాయక్, నాయకులు సుధీర్, రాజు, ముకేష్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ ప్లాంట్ భూసేకరణలో రైతులను బెదిరిస్తున్నారని ఆర్డీవోకు ఫిర్యాదు



బిజెపి జాతీయ సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో కళావతికి వినతిపత్రం ఇస్తున్న రైతులు

కదిరి, జూలై 3 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గంలోని నంబులపూలకుంట మండలంలో ప్రతిపాదిత ప్రైవేట్ సోలార్ ప్లాంట్ భూసేకరణ ప్రక్రియలో రైతులను బెదిరిస్తూ బలవంతపు చర్యలకు పాల్పడుతున్నారని బీజేపీ సీనియర్ నాయకుడు ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి ఆరోపించారు. శుక్రవారం వివిధ గ్రామాలకు చెందిన 200 మంది రైతులతో కలిసి కదిరి ఆర్డీవో కళావతికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. రైతుల హక్కులను కాలరాసే విధంగా కంపెనీలు వ్యవహరించడం తగదన్నారు. రైతులపై ఒత్తిడి తెచ్చే చర్యలను తమ కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితు ల్లోనూ ఉపేక్షించదని హెచ్చరించారు. భూసేకరణలో రైతుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని, వారికి న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలోనే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కంపెనీ యాజమాన్యం రైతులను బెదిరించడం, బలవంతపు చర్యలు కొనసాగిస్తే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు అవసరమైతే రైతుల తరఫున న్యాయస్థానాన్ని ఆశ్రయించి పోరాడేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. భూసేకరణ ప్రక్రియలో పెండింగ్‌లో ఉంచిన రైతుల పట్టాదారు పాసుపుస్తకాలను వెంటనే అందజేయాలని అధికారులను డిమాండ్ చేశారు. రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా ప్రభుత్వం, అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. రైతుల హక్కుల పరిరక్షణ కోసం బీజేపీ అన్ని విధాలా అండగా నిలుస్తుందని ఎస్.విష్ణువర్ధన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రోద్దాం ఉత్తమ రెడ్డి, బుదిలి సుదర్శన్, ఓబుల్ రెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం కల్పించాలి - జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్

అనంతపురం కలెక్టరేట్ జులై 03 ప్రభాతవార్త

ఎస్ఐఆర్ పై సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రజలలో అవగాహన కల్పించాలని సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్ లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ కోరారు. శుక్రవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్ఐఆర్ పై సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్ తో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ లో భాగంగా జూన్ 15 నుండి జులై 14 వరకు బిఎల్ఓల ద్వారా ఇంటింటి సందర్శనలు చేసి రెండు ఎన్యుమరేషన్ ఫారాలు అందించడం, వాటిని తిరిగి తీసుకోవడం జరుగుతోందని తెలిపారు. ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని ఓటర్ల వద్దకు విస్తృతంగా తీసుకెళ్లడానికి సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్ తమ వంతు కృషి చేయాలని కోరుతూ, ఇందుకు తమ నుంచి అవసరమైన సహకారాన్ని అందించడం జరుగుతుందన్నారు. నేటి సమాజంలో సోషల్ మీడియా అత్యంత ప్రభావవంతమైన సాధనంగా మారిందని, దానిని ప్రజా ప్రయోజనాలు, సామాజిక చైతన్యం కార్యక్రమాలకు వినియోగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా క్షణాల్లో విషయం ప్రజల వద్దకు చేరుతుందని, ప్రతి ఒక్క ఓటర్లకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై అవగాహన కల్పిం చడానికి సోషల్ మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని కోరారు. ఈ సమా వేశంలో ఐ.అండ్.పీఆర్ డిఐపి ఆర్ఓ ఏ.బాలకొండయ్య, సోషల్ మీడియా ఇన్ఫ్లుయన్సర్స్ పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి శైలజనాథ్

బుక్కరాయసముద్రం జూలై 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రోటరీపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు వజ్రం గంగరాజు కుటుంబంలో జరిగిన వివాహ మహోత్సవానికి శుక్రవారం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించిన వైయస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ శింగనమల నియోజకవర్గం సమన్వయకర్త మాజీ మంత్రి డా,, సాకే శైలజనాథ్,నూతన దంపతులు సుఖశాం తులు, ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలతో నిండి ఆనందకరమైన దాంపత్య జీవితాన్ని గడపాలని ఆకాంక్షిస్తూ తన హృదయపూర్వకంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఆయన వెంట కొర్రపాడు బాస్కర్‌రెడ్డి,గంగరాజు, ఉట్టి కాటమయ్య,నాగరాజు,సత్య,శ్రీనివాసురెడ్డి తదితిరులు వివాహవేడుకల్లో పాల్గొన్నారు.

## ఎంపిని కలిసిన మనేరి కొండమ్మపరమేష్

బుక్కరాయసముద్రం జూలై 3 ప్రభాతవార్త

బుక్కరాయసముద్రం పంచాయితీ పరిదిలోని సుందర్‌నగర్‌కు చెందిన టిడిపి నాయకులు మనేరి కొండమ్మపరమేష్ శుక్రవారం అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మినారయణ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారకి శాలవా,బొకేలతో సత్కరించారు.అనంతరం పరమేష్ దగ్గరకు ఎంపి అంబికా లక్ష్మినారాయణ వచ్చి ఆప్యాయంగా పలకరించి మనేరి కొండమ్మ పరమేష్ ఆరోగ్యలుగుంచి అడిగి తెలుసుకున్నారు.అనంతరం రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ను కూడ మర్యాదపూర్వకంగా కలిసి వారిని కూడ శాలవా బొకేలతో సత్కరించారు, పార్టీ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు గురించి అడిగితెలుసుకున్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ గృహాలు మంజూరు ఎంపిడిఓ భాస్కర్

శింగనమల, జులై 3 ప్రభాతవార్త



మాట్లాడదుతున్న ఎంపిడిఓ భాస్కర్

మండల వ్యాప్తంగా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద అర్హులందరికీ పక్కా గృహాలు మంజూరు చేస్తున్నట్లు ఎంపిడిఓ భాస్కర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద మట్ల గొంది గ్రామంలో ప్రభుత్వ గృహాలు మంజూరుపై గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ శశికళ, పంచాయితీ కార్యదర్శి నాగార్జున, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి అనీల్‌కుమార్ యాదవ్, పెద్ద మట్లగొంది మాజీ సర్పంచు రమేష్, ఆ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## . పాపంపేటలో ఏర్పాటు చేసిన ఎస్ ఐ ఆర్ సహాయ కేంద్రాన్ని తనిఖీ. ఎన్నికల అధికారి, ఎంపీడీవో.

అనంతపురం రూరల్, జులై 03 ప్రభాతవార్త:



ఎస్ ఐ ఆర్ సహాయ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారి

155రాప్తాదునియోజకవర్గం పరిధిలో ని అనంత రూరల్ మండలంపాపంపేట మరియు విద్యారణ్య నగర్ కలిపి మొత్తం 17 పోలింగ్ కేంద్రాలుఉన్నాయి. అందులో నివసిస్తున్న ఓటర్ల భర్తీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాలు తిరిగి బి యల్ ఓలకి ఇచ్చుటకు చాలా ఆలస్యంఅవుతు, డిజిటలైజేషన్ పని మందకోడిగా ఉన్నందున,నారాయణపురం5 సచివాలయం ప్రాంగణంలో ఓటర్ల సౌకర్యార్థం కొరకు అందరూ 17 మంది బి యల్ ఓ లు మరియు సంబంధించిన బి యల్ ఏ లు ఫారాలు సేకరించుటకు ఏర్పాటు చేసిన సహాయ కేంద్రంను రాప్తాడు ఎన్నికల అధికారి రామ్ మోహన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దివాకర్, పంచాయతీ అభివృద్ధి అధికారి సర్దార్ వలి, విఆర్ఓ పుల్లయ్య , బి యల్ ఓలు, బి యల్ ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## పెరవలిలో సర్‌పై బిఎల్ఏలకు అవగాహన

శింగనమల, జులై 3 ప్రభాతవార్త



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ గోరంట్ల మారుతినాయుడు, సర్ పరిశీలకులు దేగల కృష్ణమూర్తి



సమావేశానికి హాజరైన బిఎల్ఎలు

మండల పరిధిలోని పెరవలి గ్రామంలో శుక్రవారం తెలుగు దేశంపార్టీ మండల కన్వీనర్ గోరంట్లమారుతినాయుడు ఆధ్వర్యంలో మండల స్థాయి బిఎల్ఏలకు సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు నియోజకవర్గ సర్ పరిశీలకులు దేగల కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎల్ఏలు, క్లస్టర్‌ఇన్‌చార్జ్లు, బూత్ కన్వీనర్లకు సర్ ప్రక్రియ, ఓటరు జాబితా సవరణలు, విధి విధా నాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు లాయర్ ఈశ్వర్‌రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు గుర్రం లక్ష్మినారా యణ, క్లస్టర్ ఇన్‌చార్జ్లు బండి పరుశురామ్, మాజీ మండల కన్వీనర్ గుత్తా ఆదినా రాయణ, ఉల్లికల్లు రమణారెడ్డి, మాసుల్ చంద్రమోహన్, కోయగూర పెద్ద న్న, మదిరేపల్లి రమణ, బండమీదపల్లి చెంద్రాయుడు, చెన్నయ్య, పెరవ లి మాజీ సర్పంచు రాజు, ప్రతాప్, ఆ పార్టీ నాయకులు, బిఎల్‌ఏలు పాల్గొన్నారు.

## పంచాయతీ అభివృద్ధి అధికారిని కలిసిన టిడిపి నాయకులు

. అనంతపురం రూరల్, జులై 03 ప్రభాతవార్త :



పంచాయతీ అభివృద్ధి అధికారికి శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు.

అనంత రూరల్ మండలం రాచనవల్లిగ్రామపంచాయతీ నూతన కార్యదర్శిగా నరేంద్రబాబు బాధ్యతలు చేపట్టడంతో ఆయనను మండల కన్వీనర్ జింకా సూర్య నారాయణ, పంచ ాయతీ టిడిపి నాయకులు డి.అల్లీపీరా, ఏ. రామాంజనేయ లు. కే. ఓబులేష్, కుల్లాయి బాబు, బి. రాజేష్,లక్ష్మీనారాయణ. ఈశ్వర్ రెడ్డి,కందికుంట శివ, మల్ల రాయుడు, నాగేంద్ర లు నూతన పంచా యతీ అభివృద్ధి అధికారి నరేంద్రబాబును శుక్రవారం ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## యువనేత నారా లోకేష్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు ప్రకాష్‌రెడ్డి

( మొదటి పేజీ తరువాయి ) కాలువ పనులను పాత ధరలకే చేస్తుంటే ఎమ్మెల్యే సురేంద్రబాబుకు మరింత గొప ్ర పేరు వస్తుందనే భయంతోనే ఇలాంటి కుట్రలు చేస్తున్నావు నీ చిల్లర మాటలు చూసి జనం నవ్వుకుంటున్నారని ప్రకాష్‌రెడ్డి ఖబడ్దార్ మాటలు జాగ్రత్తగా మాట్లాడాలంటూ పరిటాల శ్రీరామ్ హెచ్చరించారు. సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాట్లాడుతూ వైసిపిలో నిన్ను ఎవరూ గుర్తించడంలేదని అలాంటిది నీవు మా యువనాయకుడు నారా లోకేష్ గుర్తించి అసభ్యంగా మాట్లాడుతావా అంటూ మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రకాష్‌రెడ్డి మాట్లాడిన భాష ఏంటి సభ్య సమాజంలో మనం వున్నామన్న విషయం గుర్తుంచుకోవాలని, మంత్రి నారా లోకేష్ గురించి మాట్లాడే ముందు ఒక్కసారి నీ గుండెల మీద చేయి వేసుకుని ఆలోచించి మాట్లాడాలని ప్రకాష్‌రెడ్డి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తే లేదంటూ హెచ్చరించారు. ప్రకాష్‌రెడ్డిని చంపేందుకు ఎమ్మెల్యేలు సురేంద్రబాబు, పరిటాల సునీతకు ప్రత్యేకంగా మా యువనాయకుడు నారా లోకేష్ బాధ్యతలు అప్పగించినట్లు ఎలా మాట్లాడుతావు అంటూ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు తీవ్రంగా నిలదీశారు. ఉత్తర ప్రగల్భాలుగా మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి ఆరోపణలను తీ వ్రస్థాయిలో కొట్టిపారేశారు. మా యువనాయకుని గురించి మా ఎమ్మెల్యేల గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునే ప్రసక్తేలేదని ఎంఎస్ రాజు హెచ్చరించారు.

**CHANGE OF NAME**

I, KODIDELA NAGAVARDHAN NAIDU, son of KODIDELA KRISHNA MURTHY NAIDU, residing at House No. 3-55, S Kotthapalli, S Kotthapalli, Yellanur, Anantapur, Andhra Pradesh, 515465, do hereby solemnly affirm that in my Class 12th CBSE records, my name and my father's name have been erroneously printed as **KODIDELA NAGAVARDHAN NAIDU** and **KODIDELA KRISHNA MURTHY NAIDU.** My correct name is **KODIDELA NAGAVARDHAN** and my father's correct name is **KODIDELA KRISHNA MURTHY** for all future purposes, vide affidavit dated 29-06-2026 sworn before Notary H. Md. Shahul - Haq, Tadipatri

**A.P.EDUCATION & WELFARE INFRASTRUCTURE DEVELOPMENT CORPORATION**

**"e-procurement Tender Notice"**

Tenders invited from contractors for NIT No.38 to 53/ EE/ APEWIDC/ ANTP/AE/ 2025-27, dated : 03.-7.2026 for Various Works in Ananthapuramu & Sri Satya Sai Districts Est.

| | |
|---|---|
| cost Rs. | **1.00 Lakh to Rs.40.00 Lakhs.** |
| Start date : | **06.07.2026 at 03.00 P.M** |
| Last date and time for receipt of tender | **13.07.2026 at 4.00 P.M.** |

**NOTE :** Details can be viewed at **https://tender.eprocurement.gov.in** or contact in person at the office of the E.E., APEWIDC, Ananthapuramu, Cell :(9121740793).

**Executive Engineer APEWIDC,**
Ananthapuramu.

04ATP03.qxd:04ATP03.qxd 04/07/26 11:24 PM Page 1



# అంకిత భావంతో పనిచేసి మెరుగైన సేవలందించండి

## -ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాశాఖ మంత్రి పయ్యావుల కేశవ్
## -19 మంది అంగన్‌వాడీ సహాయకులకు నియామక పత్రాలను అందజేసిన మంత్రి


నియామక పత్రాలు అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్


నియామక పత్రాలు అందుకున్న వారితో మంత్రి పయ్యావుల కేశవ్, ఐసీడీఎస్ పీడీ సాజిదా, సీడీపీవో డా॥బి.ఎన్.శ్రీదేవి


కుక్కర్లను అందిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త
కొత్తగా నియమితులైన వారందరూ ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేసి మెరుగైన సేవలందించాలని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సూచించారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఆయన ఉరవకొండ నియోజకవర్గంలోని 5 మండలాలకు చెందిన కొత్తగా ఎంపికైన 23 మందిలో 19 మంది అంగన్‌వాడీ సహాయకులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ క్రమంలోనే మంత్రి ప్రభుత్వం అంగన్ వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన కుక్కర్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీ మహిళలు, బాలింతలు, బాలికలకు నాణ్యమైన సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సాజిదా, ఉరవకొండ ప్రాజెక్టు సీడీపీవో డా॥బి. ఎన్.శ్రీదేవి, సూపర్‌వైజర్ అరుణ, సీనియర్ సహాయకులు ధనశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కందికుంట నారాయణమ్మ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తాం

## - ప్రజాదర్బార్‌లో ఎమ్మెల్యే కందికుంట



ప్రజాదర్బార్‌లో మాట్లాడుతున ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, జూలై 3 ప్రభాతవార్త
కదిరి మున్సిపల్ పరిధిలోని ఆరో వార్డులో ఉన్న కందికుంట నారాయణమ్మ కాలనీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మున్సిపాలిటీ లోని ఆరవ వార్డులో ఎమ్మెల్యే కందికుంట ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సమస్యలపై ప్రజల నుంచి దరఖాస్తు రూపంలో స్వీకరించారు. పరిష్కారమయ్యే సమస్యలను అక్కడే అధికారులతో మాట్లాడి పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం ఆయన పనిచేయడమే కాకుండా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకులు మంత్రి నారా లోకేష్ రాత్రింబవళ్లు కష్టపడుతూ ప్రజా ప్రతినిధులతో కూడా నిరంతరం ప్రజల దగ్గర ఉండాలని, వారంలో ఒకరోజు ప్రజా సమస్యలపైన ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నారన్నారు. ఇది రాష్ట్ర ప్రజల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి అన్నారు. అర్హులైన వారందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నదన్నారు. కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగికి పెన్షన్ ఇస్తానని, అర్హులైన వికలాంగులు, వితంతువులు, వృద్ధులకు త్వరలో పెన్షన్లు ఇస్తామన్నారు. కందికుంట నారాయణమ్మ కాలనీలో ఉన్న లో వోల్టేజ్ సమస్యను కూడా పరిష్కరిస్తామన్నారు. కాలనీలో చాలా రోజులుగా ఉన్న భూ కబ్జాలను అడ్డుకుంటామన్నారు. వైయస్సార్ కాలనీ లో 400 ఇళ్లకు ఒక పైసా ఖర్చు కాకుండా కోట్లు విలువ చేసే భూములకు జీరో9 నుండి తొలగించామన్నారు. తమ వద్దకు వచ్చే ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే రోడ్డు సౌకర్యం కల్పించామన్నారు. మున్సిపాలిటీలో ఎస్సీ ఎస్టీ లకు రోడ్ల కోసం 50 లక్షలు మంజూరు అయితే అందులో 30 లక్షలు ఈ కాలనీకే కేటాయిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అమీన్ నగర్‌కు మరో 20 లక్షలు కేటాయిస్తామన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థ ఎన్నికల్లో కూటమి ప్రభుత్వానికి ఆదరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంధ్ర మిషన్ రాష్ట్ర డైరెక్టర్ పర్వీన్ భాను, తాసిల్దార్ రెడ్డి శేఖర్, మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్, విద్యుత్ శాఖ డీఈ కృష్ణదేవరాయ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అనంతలో పోరుబాటలో న్యాయవాదులు

## - తమకు రక్షణ చట్టం తక్షణమే తీసుకురావాలి అని డిమాండ్ - పెండింగ్‌లో ఉన్న లా నేస్తం రూ.75కోట్లు తక్షణమే విడుదల చేయాలి - భారత న్యాయవాదుల సంఘం


నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

అనంతపురం, జూలై 3 ప్రభాత వార్త బ్యూరో
తమ సమస్యల సాధనకు అనంతపురం జిల్లాలో న్యాయవాదులు ఆందోళన బాట పట్టారు. నిత్యం న్యాయం కోసం పోరాడే న్యాయవాదులపై రోజు రోజుకు పెరిగి పోతున్న దాడులను అరికట్టడానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాలయాపన చేయడం తగదని, తక్షణమే న్యాయవాదులకు రక్షణగా చట్టాన్ని రూపొందించాలని ఐఎఎల్ జాతీయ కార్యవర్గ సభ్యులు జె.రాజారెడ్డి, ఐఎఎల్ జిల్లా అధ్యక్షులు అబ్దుల్, ప్రధాన కార్యదర్శి మాలపాటి వేణు గోపాల్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో న్యాయవాద రక్షణ చట్టం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా వెంటనే రూపొందించాలని, జూనియర్ న్యాయవాదులకు ప్రభుత్వం తక్షణమే స్టైఫండ్ చెల్లించాలని ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ (ఐఎఎల్) రాష్ట్ర సమితి పిలుపు మేరకు శుక్రవారం అనంతపురం జిల్లా కోర్టు ప్రధాన ద్వారం వద్ద న్యాయవాదులు నిరసన చేపట్టారు. అనంతపురం బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మజ, ప్రధాన కార్యదర్శి ఆదిశేషారెడ్డి, బహుజన న్యాయవాదుల ఫోరం అధ్యక్షులు నారాయణప్ప తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో న్యాయవాదుల పైన దాడులు, హత్యలు పరిపాటిగా మారుతుండడం శోచనీయమన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ కూడా లాయర్ల సంక్షేమం కోసం అనేక హామీలు ఇచ్చారని, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక లాయర్ల సమస్యలు పట్టించుకోకుండా, కాలయాపన చేస్తున్నారు. తక్షణమే దాడులను అరికట్టి, దాడి చేసిన వారిపైన కఠిన చర్యలు తీసుకునే విధంగా ఈ వర్షాకాల సమావేశాల్లోనే అసెంబ్లీ లో చట్టం కోసం బిల్లు పెట్టాలని డిమాండ్ చేశారు. పెండింగులో నున్న లా నేస్తం నిధులు రూ. 75 కోట్లను తక్షణమే విడుదల చేసి జూనియర్ న్యాయదులను ఆదుకోవాలని, జూనియర్ లాయర్లకు స్కాలర్షిప్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలు ఏవీ వర్తించని న్యాయవాదులకు ప్రభుత్వమే ఇంటి పట్టాలు కేటాయించి ఇల్లు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్(ఐఎఎల్) నగర అధ్యక్షులు ఎం.నారాయణస్వామి, ఉపాధ్యక్షులు, ఆర్ఎల్ఎన్ వరప్రసాద్, వైఎస్ఆర్ లీగల్ సెల్ నాయకులు నాగిరెడ్డి, తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# ప్రజలకు జీవించే హక్కును కల్పించండి

## - వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత - వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్రప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ


సంతకాలు చేస్తున్న వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత

అనంతపురం సిటీ, జులై 3 ప్రభాతవార్త
రాజ్యాంగం కల్పించిన ప్రజలకు జీవించే హక్కులను కాపాడాలని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. వైసిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో దళితులపై జరుగుతున్నదాడులు, హత్యలు, అత్యాచార ఘటనలపై ప్రజాభిప్రాయాన్ని కూడబెట్టేందుకు నగరంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిమాజీ మంత్రి శింగనమల సమన్వయ కర్త సాకే శైలజానాథ్‌లు హాజరై సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి జీవించే హక్కును కల్పించిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో అందుకు భిన్నంగా రెడ్ బుక్ రాజ్యాంగం పేరిట ప్రజలకు జీవించే హక్కును లేకుండా చేస్తున్నారని విమర్శించారు. అందుకు నిదర్శనం కృష్ణ లంక పోలీస్‌స్టేషన్‌లో సాయి కృష్ణ మరణం క్రాంతి కుమార్ పోలీసుల వేదింపులతో ఆత్మహత్యకు పాల్పడటం, కర్నూలులో దళిత మహిళ గంగమ్మ మరణం నిదర్శనం అన్నారు.
వీటన్నింటిపైఐ నిష్పక్ష పాతంగా విచారణ జరగాలి అంటే సిబిఐ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మాట్లాడుతూ.. డా.బిఆర్.అంబేద్కర్ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించాలన్న లక్ష్యంతో రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. అయితే కూటమి ప్రభుత్వంలో రాజ్యాంగాన్ని పక్క పెట్టిన రెడ్ బుక్ రాజ్యాంగానికి ప్రాధాన్యం ఇస్తూ అంబేద్కర్ రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తున్నారన్నారు. పోలీస్‌స్టేషన్‌లోనే శిక్షలు విధించి, లాకప్ డెత్‌లకు పాల్పడుతుంటే ప్రజలకు జీవించే హక్కును పోలీసులే లేకుండా చేస్తుండటం దుర్మార్గకరమన్నారు. పోలీసుల లాకప్ మరణాలపై వైసిపి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనపై మానవతావాదులు, ప్రజా సంఘాల నేతలు స్పందించాలని కోరారు. బాధితులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైసిపి బిసి సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బి.సి.రమేష్ గౌడ్, వైసిపి రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి, మాజీ మేయర్ వసీం, జడ్పి వైస్ చైర్మన్ నాగరత్నమ్మలతోపాటు పలువురు ఎస్సీ సెల్ నేతలు పాల్గొన్నారు.

# ఆర్.కొట్టాల గ్రామంలో భారీ అగ్ని ప్రమాదం..!

## -విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన రెండు కొట్టాలు - 8 తులాల బంగారం, రూ.50వేల నగదు, బైక్ అగ్నికు ఆహుతి - సజీవ దహనమైన 10 గొర్రెలు, మేకలు, 40 నాటు కోళ్లు - కట్టుబట్టలతో మిగిలిన రెక్కాడితేగాని డొక్కాడని పేద కుటుంబాలు


విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా కాలిపోయిన కొట్టాలు


సజీవ దహనమైన గొర్రెలు, మేకలు


కాలిపోయిన సామాగ్రి


కట్టుబట్టలతో మిగిలిన బాధితులు

ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త
ఉరవకొండ నియోజకవర్గంలోని విడపనకల్లు మండలం ఆర్.కొట్టాల గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన భారీ అగ్నిప్రమాదం రెండు కుటుంబాలను రోడ్డున పడేలా చేసింది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు కొట్టాలు పూర్తిగా దగ్ధంకాగా అందులోని బంగారు నగలు, నగదు, నిత్యవసర వస్తువులు, బట్టలు అగ్నికు ఆహుతికాగా గొర్రెలు, మేకలు, కోళ్లు సజీవ దహనంకాగా దాదాపు 15 లక్షల రూపాయల వరకు ఆస్తినష్టం సంభవించింది.
బాధిత కుటుంబాలు తెలిపిన మేరకు వివరాల్లోకి వెళితే .. .గ్రామంలో తొలుత ఓబులేసు కొడుకు ఆనంద్ కొట్టంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు వేగంగా వ్యాపించి పక్కనే ఉన్న ఓబులేసు కొట్టానికి కూడా పాకడంతో రెండు కొట్టాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఆలస్యంగా గమినించిన ఇంట్లోని వారు ప్రాణాలు కాపాడుకోవడానికి బయటకు పరుగులు పెట్టారు. మంటలను అదుపు చేయడానికి విశ్వ ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. సమాచారం అందుకున్న ఉరవకొండ అగ్నిమాపక వాహనం ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసినా అప్పటికే జరుగాల్సిన నష్టం జరిగిపోయింది. అగ్నిప్రమాదంలో రెండు కొట్టాలు పూర్తిగా కాలిపోగా బీరువాలో ఉంచి 8 తులాల బంగారు నగలు, దాదాపు 50వేల రూపాయల వరకు నగదు, ఒక ద్విచక్రవాహనం, నిత్యవసర వస్తువులు, బట్టలు అన్నీ కాలి బూడిదయ్యాయి. అంతేకాకుండా ప్రమాదంలో కొట్టాల్లోని 10 గొర్రెలు, మేకలు, 40 వరకు నాటుకోళ్లు సైతం సజీవ దహనమయ్యాయి. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ అగ్నిప్రమాదం తమను కట్టుబట్టలతో రోడ్డున పడేసిందని ప్రభుత్వం ఆర్థిక సాయం అందించి ఆదుకోవాలని వేడుకొంటున్నారు.

# ఓటర్ల జాబితా సమగ్ర సవరణలో ప్రతి ఒక్కరూ నమోదు చేసుకోవాలి

## - నిర్లక్ష్యం చేస్తే ఓటరు జాబితాలో పేరు తొలగిపోయే ప్రమాదం - జూలై 14 వరకు మాత్రమే గడువు - ప్రతి ఓటరు ఎన్యూమరేషన్ ఫారాన్ని తప్పనిసరిగా సమర్పించాలి - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు విజ్ఞప్తి


ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, జూలై 3 ప్రభాతవార్త:
ఆంధ్రప్రదేశ్‌లో కొనసాగుతున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (Special Intensive RevisionSIR) కార్యక్రమంలో ప్రతి అర్హత కలిగిన ఓటరు తప్పనిసరిగా పాల్గొని తమ వివరాలను నమోదు చేసుకోవాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, నిర్లక్ష్యం కారణంగా ఆ హక్కును కోల్పోయే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ఎన్నికల సంఘం అందజేస్తున్న ..ఎన్యూమరేషన్ ఫారం (Enumeration Form)ను పూర్తిగా నింపి జూలై 14లోపు సంబంధిత ....బూత్ లెవల్ ఆఫీసర్ (తీలిఓ)..కు అందజేయాలని ఎమ్మెల్యే తెలిపారు. గడువులోపు ఫారం సమర్పించని వారి పేర్లు జూలై 21న విడుదలయ్యే ముసాయిదా ఓటర్ల జాబితాలో లేకపోయే అవకాశం ఉందని, దీంతో భవిష్యత్తులో ఓటు హక్కును వినియోగించుకోవడంలో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 4.16 కోట్ల మంది ఓటర్లలో కేవలం 1.56 కోట్ల మంది (37.66 శాతం) మాత్రమే తమ ఫారాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. ఇంకా పెద్ద సంఖ్యలో ఓటర్లు ఫారాలు సమర్పించాల్సి ఉన్నందున ప్రజలు చివరి రోజు వరకు వేచి ఉండకుండా వెంటనే స్పందించాలని సూచించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, వార్డు ప్రజలు తమ కుటుంబ సభ్యులందరి ఓటరు వివరాలను పరిశీలించుకోవాలని, ఎన్యూమరేషన్ ఫారంలో పేరు, చిరునామా, వయస్సు, కుటుంబ వివరాలు తదితర సమాచారాన్ని సక్రమంగా నమోదు చేసి సంబంధిత బీఎల్ఓకు అందజేయాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. అలాగే యువ ఓటర్లు, మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు సహా ప్రతి అర్హత కలిగిన ఓటరు ఈ ప్రక్రియలో భాగస్వాములు కావాలని, అవసరమైతే బీఎల్ఓలు, గ్రామ/వార్డు సచివాలయ సిబ్బంది సహాయం తీసుకోవాలని సూచించారు. "మీ ఓటు... మీ హక్కు... మీ భవిష్యత్తు. ఒక ఫారం నింపడానికి కొద్ది నిమిషాలు కేటాయిస్తే ప్రజాస్వామ్యంలో మీ హక్కు సురక్షితంగా ఉంటుంది. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఎన్యూమరేషన్ ఫారం సమర్పించి మీ ఓటును పదిలపరచుకోండి" అని ఎమ్మెల్యే సురేంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు.

# "సర్" ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ - చిలమత్తూరు తహాశీల్దార్ కార్యాలయం, సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్


అధికారుతో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్ శ్యాంప్రసాద్


జీతాలు అందలేదని కలెక్టర్‌కు సమస్య విన్నవిస్తున్న పంచాయతీ కార్మికులు

చిలమత్తూరు, జూలై 3 ప్రభాతవార్త
చిలమత్తూరు మండలంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ "సర్" ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అధికారులకు ఆదేశించారు. చిలమత్తూరు తహాశీల్దార్ కార్యాలయంతో పాటు సచివాలయం-1ను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పనుల పురోగతిని సమీక్షించారు. జిల్లా వ్యాప్తంగా సర్ ప్రక్రియలో 43 శాతం డిజిటలైజేషన్ పూర్తయిందని, 99 శాతం ఎన్యూమరేషన్ ఫారాలు అందాయని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. చిలమత్తూరు సచివాలయం-1ను సందర్శించిన ఆయన రికార్డుల నిర్వహణ, గదుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక తహాశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి సర్ పనుల పురోగతిని సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న డిజిటలైజేషన్‌ను వేగవంతం చేసి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ పారదర్శకంగా నమోదు ప్రక్రియ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కొంతమంది నుంచి ఫారాలు అందకపోవడానికి మరణం, ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లడం, ఒకే వ్యక్తికి రెండు ఓట్లు ఉండడం, అన్‌ట్రేసబుల్‌గా ఉండడం వంటి కారణాలున్నాయని కలెక్టర్ తెలిపారు. ఇలాంటి వారి వివరాలను వీఆర్ఓలు గ్రామానికి మూడు సార్లు వెళ్లి పరిశీలించి రిమార్క్‌లతో అప్‌డేట్ చేస్తారని చెప్పారు. 2002 ఓటరు జాబితాలో ఉన్న అన్‌మ్యాప్ ఓటర్లను కుటుంబసభ్యుల వివరాల ఆధారంగా మ్యాప్ చేయవచ్చన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లిన ఓటర్ల వివరాలు నమోదు చేయించుకోకపోతే ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు గత మూడు నెలలుగా జీతాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన కలెక్టర్ సమస్యను సంబంధిత అధికారులతో పరిశీలించి పెండింగ్ వేతనాల మంజూరుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట తహాశీల్దార్ ప్రసన్న లక్ష్మినారాయణ, ఎంపిడిఒ హరికృష్ణ బాలాజీ, డిప్యూటీ ఎంపిడిఒ భాస్కర్, తదితరులు ఉన్నారు.

# అనంతలో దొంగ నోట్ల తయారీ ముఠా

( మొదటి పేజీ తరువాయి ) ఒక నివాస గృహంలో ఈ దొంగ నోట్ల ముద్రణ తంతు సాగుతోంది. నమ్మదగిన సమాచారంతో ప్రత్యేకంగా రంగంలోకి దిగిన విజయవాడ స్పెషల్ పోలీస్ టీమ్.. గురువారం రాత్రి హఠాత్తుగా సదరు ఇంటిపై మెరుపు దాడులు నిర్వహించింది. ఈ సమయంలో రాత్రి సుమారు 10 గంటల ప్రాంతంలో హై క్వాలిటీ పేపర్లపై నోట్లను ప్రింట్ చేస్తున్న అనంతపురానికి చెందిన రాజు, సురేష్ అనే ఇద్దరు నిందితులను పోలీసులు రెడ్ హ్యాండెడ్ గా వల పన్ని చాకచక్యంగా పట్టుకున్నారు. ప్రాథమిక విచారణలో ఈ నకిలీ నోట్ల వెనుక పెద్ద నెట్వర్క్ ఉన్నట్లు తేలిందని పోలీసు వర్గాలు చెబుతున్నాయి. అనంతపురానికి చెందిన రాజు, సురేష్ లతో పాటు విజయవాడకు చెందిన మరికొందరు కీలక వ్యక్తులు ముఠాగా ఏర్పడ్డారు. ఈ నకిలీ కరెన్సీని రాష్ట్రవ్యాప్తంగా వివిధ వ్యాపార కేంద్రాలు, నగరాలు, పట్టణాలు, ఇతర రద్దీ కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో చెలామణి చేస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. పోలీసులు జరిపిన ఈ విస్తృత సోదాలల్లో నిందితుల రూమ్ నుండి దొంగ నోట్లను ముద్రించేందుకు ఉపయోగించే అత్యాధునిక కలర్ ప్రింటింగ్ మిషన్లు, స్కానర్లను, కొన్ని సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నోట్ల డిజైనింగ్, సాఫ్ట్వేర్ మేనేజ్మెంట్ కోసం వాడిన ఒక ల్యాప్టాప్, నిందితుల వద్ద ఉన్న సెల్ఫోన్లను, భారీ మొత్తంలో ముద్రించి రవాణాకు సిద్ధంగా ఉంచిన నకిలీ నోట్లను పోలీసులు సీజ్ చేశారు. సాంకేతిక ఆధారాల కోసం ల్యాప్టాప్, ఫోన్ల డేటాను నిపుణుల విశ్లేషణకు పంపారు. ఈ కేసు విజయవాడ పరిధితో ముడిపడి ఉండటంతోపాటు అక్కడి నుంచే ప్రధాన నిందితులకు ఆదేశాలు అందుతుండటంతో.. అరెస్ట్ చేసిన రాజు, సురేష్‌లను విజయవాడ పోలీసులు తదుపరి విచారణ నిమిత్తం భారీ భద్రత నడుమ విజయవాడకు తరలించారు.
ఈ ముఠాలో ఇంకా ఎవరెవరు ఉన్నారు? వీరికి కరెన్సీ కాగితాలు ఎక్కడి నుంచి సరఫరా అవుతున్నాయి? ఇప్పటివరకు మార్కెట్లోకి ఎంత మొత్తంలో నకిలీ కరెన్సీని చలామణి చేశారు. అనే కోణంలో పోలీసులు లోతుగా విచారణ జరుపుతున్నారు. పండుగల సీజన్, వ్యాపార లావాదేవీలు ఎక్కువగా జరిగే సమయంలో ఇలాంటి నోట్లు మార్కెట్లోకి వస్తే ఆర్థిక వ్యవస్థకు, సామాన్య వ్యాపారులకు తీవ్ర నష్టం జరుగుతుందని, ప్రజలు కూడా నగదు తీసుకునేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.

# ప్రజల కోసం బాధ్యతాయుతంగా సేవ చేయండి

## ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను తిప్పుకోవద్దు - ప్రజా గ్రీవెన్స్ లో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి


ప్రజల నుంచి అర్జీలను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

నల్లమాడ జులై 3 ప్రభాతవార్త,
ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రజలను అనవసరంగా తిప్పుకోవద్దని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అధికారులకు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి , మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భూ సమస్యలు, పెన్షన్లు, రెవెన్యూ, విద్యుత్, సంక్షేమ పథకాల అమలు తదితర అంశాలపై ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అర్జీని పరిశీలించి అర్హులైన వారికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజా ప్రతినిధుల బాధ్యత అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం నిరంతరం అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మనోజ్ కుమార్ రెడ్డి, ఎంపీడీవో అంజినప్ప, ఏవో శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, కూటమి పార్టీ నాయకులు మైలే శంకర, సలాం ఖాన్, గన్ రెడ్డి, రాజారెడ్డి, బుట్టి నాగభూషణం నాయుడు, గుండ్ర శివారెడ్డి, మణి, అరవింద్, మంజునాథ్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

# పల్లె పోరు పై .. ఆశావాహులు

( మొదటి పేజీ తరువాయి ) అనుకూలంగా మార్చేలా అధికారులపై ఒత్తిళ్లు తెస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల వ్యవహారం కోర్టులో పెండింగ్లో ఉంది. అది తేలిన తరువాత కానీరిజర్వేషన్ల ప్రక్రియ మొదలు కాదని అంటున్నారు. ఆ తతంగం త్వరలో పూర్తయ్యేలా ఉందని అధికారులు అంటున్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా బరిలో నిలిచేందుకు పలువురు సర్వ శక్తులతో రెడీ అవుతున్నారు. వీరిలో అనేక మంది ఇప్పటికే స్థానికుల అవసరాలపై దృష్టి సారిస్తున్నారు.
ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. గ్రూపుల వారిగా రహస్య సమావేశాలు ఏర్పాటు చేసి, ముఖ్యులకు తాయిలాలు ఎరచూపుతున్నారు. కొన్ని గ్రామాల్లో గట్టి పోటీ నెలకొని ఉండడంతో రూ.లక్షల్లో సైతం ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు. గ్రామాల్లో జోరుగా రాజకీయ సమీకరణలు..! ప్రస్తుతం సర్పంచుల పదవీకాలం ముగియడం, పంచాయతీలలో ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లడం,ఇదే క్రమంలో ఓటరు జాబితాల ప్రదర్శనపై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయడంతో రాజకీయ పార్టీల్లోనూ ఉత్సాహం మొదలైంది. దీంతో పంచాయతీల వారీగా తమ బలాలను పార్టీలు బేరీజు వేసుకుంటూ రానున్న పంచాయతీ ఎన్నికల్లో తమ పార్టీ మద్దతుతో ఎవర్ని సర్పంచుగా, వార్డు సభ్యులుగా బరిలోకి దింపాలనే లెక్కల్లో రాజకీయ నేతలు మునిగి తేలుతున్నారు. దీంతో గ్రామాల్లో ఒక మోస్తరుగా రాజకీయ వేడి రాజుకుంటున్నది. గ్రామపంచాయతీ సర్పంచ్లుగా పోటీచేసేందుకు పలువురు ఔత్సాహిక నాయకులు ఇప్పటికే రంగం సిద్ధం చేసుకున్నారు. గ్రామాల్లో ఇప్పటికే ఆశావహులు పెళ్లిళ్లకు, చావులకు విధిగా వారి హాజరవుతున్నారు. అదేవిధంగా యువతకు స్పోర్ట్స్ కిట్స్, క్రికెట్ కిట్స్ అందిస్తున్నారు. ట్రస్టులు, సేవాసంస్థల ద్వారా కార్యక్రమాలు ముమ్మరం చేశారు. ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలను తీసుకువచ్చిన ప్రదర్శనలు, కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సర్పంచ్ పదవికి పోటీచేయాలని భావిస్తున్న నాయకులు అన్నదానాలకు ఆర్థికంగా సాయం, ఎవరైనా మృతిచెందితే కుటుంబాలను పరామర్శించడంతోపాటు తోచిన రీతిలో ఆర్థిక సాయంచేస్తూ వచ్చారు. పార్టీ కార్యక్రమాలకు కార్యకర్తలను తీసుకెళ్తూ వారిని సంతృప్తి పరుస్తున్నారు. గ్రామంలో తిరుగుతూ కనబడ్డవారికి నమస్కరిస్తూ కుశల ప్రశ్నలు వేస్తున్నారు. కార్యాలయాల్లో పనులను దగ్గరుండి చేయించి పెడుతున్నారు. మరికొన్ని చోట్ల ఔత్సాహికులు యువతకు పార్టీలిస్తుంటే, కొన్నిచోట్ల నాయకులు మహిళలకు కోలాటాలు, భజన కార్యక్రమాలకు శిక్షణ ఇప్పిస్తున్నారు. ఇలా ఎక్కడ అవకాశముంటే అక్కడ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిత్యం జనంలో ఉండేలా ఆయా పార్టీ నాయకులు కార్యకర్తలు చూసుకుంటున్నారు.